వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
గురువారం14, సెప్టెంబర్ , 2023 16 పేజీలు

## రాష్ట్రంలోని అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



16లో.. మంత్రి సత్యవతిరాథోడ్



2 లో..

### అంతరాష్ట్ర

# దొంగల ముఠా అరెస్ట్

- ఘజియాబాద్ దొంగల ముఠాగా గుర్తింపు
- కర్నూలు జిల్లాలో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- రెండు కిలోల బంగారం, వజ్రాలు స్వాధీనం
- వందకు పైగా చోరీలు చేసినట్లు సీపీ వెల్లడి

వరంగల్, క్రైం ,ప్రభాతవార్త: కమిషరేట్ పరిధిలో భారీ చోరీలకు పాల్పడిన అంతరాష్ట్ర దొంగల ముఠాను బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. తాళం వేసి ఉన్న ఇళ్లు టార్గెట్‌గా చోరీలు చేస్తున్న నలుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. చోరీలే కాకుండా గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తమ దర్యాప్తులో తేల్చారు. నిందితులను ఘజాయాబాద్ దొంగల ముఠాగా గుర్తించారు. నలుగురు నిందితుల నుంచి 2 కోట్ల రూపాయల విలువైన 2 కిలోల బంగారు అభరణాలు, 5 లక్షల రూపాయల విలువైన 104 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

### కేసీఆర్ కుటుంబ పాలన

# ఇక సాగదు



2 లో..

టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

- అప్పుల ఊబికి రాష్ట్రాన్ని నెట్టిన కేసీఆర్‌కి ప్రజలే బుద్ధి చెబుతారు
- అధికారంలోకి రాగానే కేయు వైస్ చాన్స్‌లర్ పై చర్యలు
- తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులదే కీలకపాత్ర
- యూనివర్శిటీలో జరిగే లోపాలను ప్రశ్నిస్తే తప్పేంటి
- టీపీసీసీ అధ్యక్షులు అనుముల రేవంత్‌రెడ్డి

హనుమకొండ, ప్రభాతవార్త: నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో రాష్ట ప్రజలను మోసం చేసి అధికార గద్దెక్కి నియంతల కుటుంబ పాలన కొనసాగిస్తున్న కేసీఆర్‌ను తరిమికొట్టడం ఖాయమని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు.

### వాడివేడిగా

## బల్దియా కౌన్సిల్ సమావేశం





- బిజేపీ కార్పొరేటర్ల నిరసన
- రసాభాస మధ్య 10 ఎజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం
- రెండేళ్లలో వేల కోట్లలో నగరాభివృద్ధికి అంతంత మాత్రమే
- నత్తనడకన స్మార్ట్ సిటి అభివృద్ధి పనులు
- కొన్నిచోట్ల శిలాఫలకాలు, ప్రారంభోత్సవాలకే పరిమితం

8లో..

### యువత మత్తు పదార్థాలకు

## బానిస కావొద్దు

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది యువతే : జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్



16లో..

### జాతీయ సమైక్యత దినోత్సవానికి

## పకడ్బందీ ఏర్పాట్లు



16లో..

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లు నిర్వహింపచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి బుధవారం జిల్లాస్థాయి అధికారులతో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి..)

వరంగల్ జిల్లాలో వరుస చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారం రోజుల క్రితం ఐదు అపార్ట్‌మెంట్‌లల్లో ఈ ముఠా చోరీలకు పాల్పడింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దొంగల ఆట కట్టించారు. యూపీకి చెందిన నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. కరుడు గట్టిన ఈ దొంగల ముఠా నాలుగు రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడినట్లు వరంగల్ సీపీ రంగనాథ్ వెల్లడించారు. చోరీకి పాల్పడిన 24 గంటల్లో కర్నూల్ జిల్లాలో వీరిని పట్టుకున్నట్లు చెప్పారు. కారు నెంబర్, సీసీ కెమెరాల ఆధారంగా అనుమానితులను వెంబడించారు. దొంగలను పట్టుకోవడంలో టోల్ గేట్లు కీలకంగా మారినట్లు చెప్పారు. ఈ ముఠా తెలంగాణ, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్రాల్లో వరుస చోరీలకు పాల్పడినట్లు సీపీ తెలిపారు. ఏపీ పోలీసుల సహాయంతో చేజ్ చేసి కర్నూల్ జిల్లాలో అదుపులోకి తీసుకున్నామన్నారు. పట్టుబడ్డ దొంగలపై పీడీ యాక్ట్ అమలు చేస్తామన్నారు.

దొంగలకు సహకరించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఘజాయాబాద్‌కు చెందిన ఈ అంతరాష్ట్ర దొంగల ముఠా రెండు తెలుగు రాష్ట్రాల్లో పది చోరీలు చేసినట్లు తెలపారు. గతంలో వీరు వందకు పైగా చోరీలకు పాల్పడ్డ రికార్డు ఉందన్నారు. ఈ గ్యాంగ్‌కు డిల్లీ, ఘజియాబాద్ పోలీసుల సహకారం ఉన్నట్లు తమకు సమాచారం ఉందని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని సీపీ రంగనాథ్ వెల్లడించారు.

# క్వారీలో బాంబ్ బ్లాస్టింగ్‌తో వ్యక్తి మృతి

కేసముద్రం రూరల్, సెప్టెంబర్13, ప్రభాతవార్త



క్వారీలో బాంబ్ పేలి వ్యక్తి మృతిచెందిన సంఘటన కేసముద్రం పరిధిలోని మిడ్వేస్ట్ క్వారీలో బుధవారం చోటుచేసుకుంది. మండలంలోని అర్పనపల్లి గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికిచెందిన అమీర్‌పాషా మీడ్‌వెస్ట్ క్వారీలో రాత్రి డ్యూటిలో ఉండగా బుధవారం తెల్లవారుజామున బాంబ్ బ్లాస్టింగ్ కావడంతో అమీర్‌పాషా అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు మృతదేహాన్ని తరలించారు. ప్రమాదవశాత్తు మృతిచెందిన పాష కుటుంబాన్ని ఆదుకుంటామని క్వారీ యాజమాన్యం తెలిపారు. ఇదిలా ఉండగా క్వారీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన అమీర్‌పాషా కుమారుడు షేక్ జానీపాషా ఫిర్యాదు మేరకు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ వ్యవహరించి దినసరి కూలీ అమీర్‌పాషా మృతికి కారకుడైన క్వారీ సూపర్‌వైజర్ కోటపల్లి విజయభాస్కర్, క్వారీ యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కోగిల తిరుపతి తెలిపారు.

# కెసీఆర్ కుటుంబ పాలన ఇక సాగదు



(మొదటి పేజీ తరువాయి..)

బుధవారం హనుమకొండ విష్ణు ప్రియ గార్డెన్‌లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఏకశిలా పార్కు వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆద్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్ట భద్రత కల్పించాలంటూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న దీక్షకు రేవంత్‌రెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి మనం పూర్వ వైభవం తేవాలంటే ఈసారి మనం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని హితవు పలికారు. హామీలు నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ అంటే బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకి భయం పట్టుకుందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి తొమ్మిదేళ్లుగా కాలయాపన చేస్తున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నిందలు మోపుకుంటూ కలిసి కట్టుగా ఈ దుర్మార్గానికి పాల్పడుతున్నాయి. మోడీ పాలనలో దేశంలో తీవ్రస్థాయిలో నిరుద్యోగరేటు పెరిగిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో అభివృద్ధి అంత ఒక కేసీఆర్ కుటుంబానికి పరిమితమైందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారు. మ్యానిఫెస్టో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ఆర్భాటాలు, అబద్దాలు, మాయమాటలతో పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే ప్రజల బతుకులు మారుతాయని, బాధలు పోతాయని నమ్మిన ప్రజలను కేసీఆర్ వెలగబెట్టిందేమీ లేదని ఎద్దేవా చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని, నిరుద్యోగుల చావులు, రైతుల ఆత్మహత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు పెట్టారని విమర్శించారు.

**అధికారంలోకి రాగానే కేయు వైస్ చాన్స్‌లర్ పై చర్యలు**

విద్యార్థుల సమస్యను పరిష్కరించని కేయూ వీసీ, రిజిస్ట్రార్‌లు పైగా విద్యార్థులపైన దాడులు చేయించడం ప్రతిభగల విద్యార్థులకు అన్యాయం చేసి అవినీతికి పాల్పడ్డ వీసీ, రిజిస్ట్రార్‌లను ప్రభుత్వం తక్షణమే పదవుల నుంచి తప్పించకుంటే విద్యార్థుల ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా నడిపించడానికి కేయూ విద్యార్థి జేఏసీకి కాంగ్రెస్ పార్టీ అన్నిరకాలుగా అండగా ఉంటామని అన్నారు. 90రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అవినీతికి పాల్పడ్డ కేయూ వీసీ రిజిస్ట్రార్ పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులపైన దాడి చేసిన సీఐ, ఎస్ఐలను తక్షణమే సస్పెండ్ చేయాలని సీపీని హెచ్చరించారు. లేనిపక్షంలో మేము అధికారంలోకి వచ్చాక అయినా చర్యలు తప్పవన్నారు. పల్లారాజేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి యూనివర్శిటీలు బాగుపడడం కోసం ప్రభుత్వ యూనివర్శిటీలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వంకు బుద్ధిచెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. నాడు లెఫ్ట్ ఉద్యమాలలో పనిచేసిన అని చెప్పుకునే పల్లారాజేశ్వర్‌రెడ్డి ఈ దీక్షలో లెఫ్ట్ రైట్ అన్ని విద్యార్థి సంఘాల ప్రతినిధులు గత ఎనిమిది రోజుల నుంచి దీక్ష చేస్తుంటే నీకు కళ్లు కనిపిస్తలేవా అని ప్రశ్నించారు. నీ స్నేహితుడు అయిన వీసీ రమేష్‌ను కాపాడటం కోసం విద్యార్థులపైన దాడులు చేయించిన నీకు కేయూ విద్యార్థి జేఏసీ బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. విద్యార్థుల హాస్టల్స్ మూసివేయడం సిగ్గుమలిన చర్య అన్నారు. జాక్ విద్యార్థుల దీక్షకు మద్దతుగా అకుట్ అధ్యక్ష కార్యదర్శులు ఆచార్య టి.శ్రీనివాస్, ఆచార్య ఎం.ఇస్తారి, కేయూ ఎన్‌జీవో కార్యదర్శులు ఎల్.యాదగిరి, వల్లాల తిరుపతి, కేయూ ఫోర్త్‌క్లాస్ ఎంపాయీస్‌నాయకులు శుక్రు పాల్గొని విద్యార్థులకు సంఘీభావం తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, మాజీ మంత్రి కొండా సురేళఖ, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు వేంనరేందర్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి కూచన రవళి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి, జనగాం జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దొమ్మాట సాంబయ్య, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ రియాజ్, నియోజకవర్గ బాధ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె దక్కే వరకు పోరాడదాం

**ఎర్రజెండా అండగా ఉంటుంది**

**పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్**

**వాజేడు, ప్రభాతవార్త:**

వాజేడు మండలం పూసురు రెవిన్యూ గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న గుడిసె వాసుల పోరాట కమిటీ నిర్వహిస్తున్న గుడిసాల పోరాటం సందర్శించి అనంతరం వీరయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇవ్వాల్సిన ఇంటి స్థలాలకు స్థలం లేదు కాని కార్పొరేట్





శక్తులకు ఫ్రీగా ఇవ్వటానికి మాత్రం ప్రేమ ఉంది....రాష్ట్ర వ్యాప్తంగా 65 కేంద్రాలలో ఈ భూపోరాటం జరుగుతుందని....మీకు అండగా వేలాది మంది గుడిసె వాసుల మద్ధతుగా ఉందని మీరు ఒంటరి వాళ్లు కాదని ప్రభుత్వ స్థలం పేదోడికి ఇవ్వలేని భూమి ఎందుకని వారు మాట్లాడుతూ అన్నారు. ఎర్రజెండా అండతో పోరాడండి మీకు అండగా ఎర్రజెండా ఉంటుంది పోరాడుతే పోయేదేమి లేదు బానిస సంకెళ్లు తప్ప, పోరాడండి మికు ఎర్రజెండా అండగా ఉంటుంది అని వారు అన్నారు. పేదలు గుడిసెలకు ఇంటి జాగా అడుగుతే రెవిన్యూ అధికారులు పోలీస్ సహాయంతో కాలిచేయాలని చూస్తున్నారు. ఇది సరైంది కాదని పేదలు బాగోగుల చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని కానీ కళ్ళబోలి మాటాలతో కాలం వెల్లడిస్తున్నారు. అని వాజేడు మండలంలో వేయి మంది పేదలు గుడిసలు వేసుకున్నారు అంటే ఇంటి స్థలాలు సమస్య ఎంత ఉందో అర్ధం అవుతుందని, గుడిసెలు తొలగించాలని ఆలోచన చేస్తే ఈ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాపిత ఉద్యమంగా మలుస్తాం తప్ప వెను దిరగం అని ఎత్తిన ఎర్ర జెండా దించమని వారు మాట్లాడుతూ.. అన్నారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, మల్లు స్వరాజ్యం, పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని వారు వారికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, బీరెడ్డి సాంబశివా, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు గానం వాసు, కృష్ణబాబు, దేవయ్య, సౌమ్య దామోదర్, కుమారి, ముత్తయ్య, బాబురావు పాల్గొన్నారు.

# ఓటుహక్కు ప్రజల ఆయుధం

**అవగాహన సదస్సులో తహసీల్దార్ ఇక్బాల్**

**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ సెప్టెంబర్ 13**

భారత దేశ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అనేది ప్రజలకు ఒక ఆయుధమని, దానిని భావితరాల భవిష్యతుకు రక్షణ ఉంటుందని తమసీల్దార్ ఇక్బాల్ అన్నారు. సికెంఎం కళాశాలలో ఓటరు నమోదు అవగాహనా సదస్సు బుధవారం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలన్నారు. ముందుగా ఫామ్ 6 నింపి ఓటును నమోదు చేసుకోవాలన్నారు. భావితరాల భవిష్యత్ రక్షణఫకు ఓటుహక్కు ఆయుధంగా ఉంటుందని, అందుకు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకుని ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ళాశాల ప్రిన్సిపఆల్ డాక్టర్ శశిదర్ రావు ఓటు వేయడం ప్రజాస్వామ్యంలో అంతర్భాగమని, ప్రజల గొంతుక అవసరమని, ప్రతి ఒక్కరికి ఓటుహక్కు ఉంటే భారతీయుందరూ తమకు నచ్చిన ముఖ్యమంత్రి, ప్రధానమంత్రిని ఎన్నుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, జిడబ్ల్యుఎంసి డా. మోహన్, కెప్టెన్ డాక్టర్ పి.సతీష్ కుమార్, గోపి, సునీత, పూర్ణచందర్, జి.కె.కుమార్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా 'మల్లన్న'కి ద్వాదశ నదీ తీర్ధ జలాభిషేకం

**ఐనవోలు, సెప్టెంబర్13, ప్రభాతవార్త**

ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో కోమళ్లపెల్లి సంపత్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ద్వాదశ నదీ తీర్ధ సంగ్రహణ సహిత జలాభిషేక నైమిత్తికోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. 12 నదులతో పాటు మూడు మహా సముద్రాల నుండి తీసుకు వచ్చిన జలముతో స్వామివారికి జలాభిషేకం జరిపించారు.

అలాగే మాసశివరాత్రి సందర్భంగా స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రహోమం, స్వామివారి కల్యాణం, ఒగ్గు పూజారులచే పెద్దపట్నం కార్యక్రమంనిర్వహించారు. డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి దంపతులు జలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.

జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు దంపతులు, వర్దన్నపేట జడ్పీటీసీ మార్గం బిక్షపతి దంపతులు, ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు దంపతులు, ఆలయ ఉపప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, వేదపండితులు గట్టు పురోషోత్తం శర్మ, విక్రత్, వినాయక్, జ్యోషి, నందనం భానుప్రసాద్‌శర్మ, నందనం మధుశర్మ, అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం చేసిన మహిళను పట్టుకున్న పోలీసులు

**రేగొండ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
మండలంలోని లింగాల గ్రామంలోని గజ్జి సమ్మక్క మహిళ ఇంట్లో దొంగతనం జరిగినట్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అందించిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి దర్యాప్తు చేపట్టారు. దొంగతలనలో పలు బంగారు ఆభరణాలు, రూ.5వేల నగదు దొంగతనం జరిగినట్లు వెల్లడించారు. కాగా దొంగతనం చేసిన మహిళ పరకాల




మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కేతిరి లక్ష్మిని చిట్యాల క్రాస్ రోడ్ వద్ద దొంగిలించిన వస్తువులతో పట్టుకొని విచారించినట్లు తెలిపారు. దొంగతనానికి పాల్పడినటువంటి మహిళ కేతిరి లక్ష్మిని రేగొండలోని చిట్యాల క్రాస్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. సిఐ వేణుచందర్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయగా దొంగిలించానని, అట్టి వస్తువులను పోలీస్‌స్టేషన్‌లె అప్పజెప్పినట్లు ఎస్ఐ వివరించారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు



**మహాముత్తారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
మండలంలోని సింగారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో పేకాట ఆడుతున్న మొక్క ప్రశాంత్, కోట సురేష్ అనే ఇద్దరు పట్టుబడినట్లు తెలిపారు. మరో ఐదుగురు మొక్క రమేష్, బొబ్బిలి రమేష్, మెట్టు తిరుపతి, కోట శ్రీకాంత్, మొక్క నరసయ్యలు తప్పించుకొని పారిపోయినట్లు వారు తెలిపారు. సంఘటన స్థలంలో రూ.700ల నగదును స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు. అట్టి నగదును సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ సుధాకర్ దాసరి తెలిపారు.

# తెలంగాణ రైతాంగ సాయుధపోరాటల స్ఫూర్తితో పనిచేయాలి

**కేసముద్రం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
తెలంగాణ రైతాంగ సాయుధపోరాటా యోధు ల స్ఫూర్తితో తమ హక్కుల సాధన కొరకు ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని ఎంసిపి ఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో నిర్వహి స్తున్న తెలంగాణ రైతాంగ సాయుధపోరాట వార్షికోత్స వాలలో భాగంగా బుధవారం విలేజి కేసముద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆనాటి భూస్వాములు,




పెత్తందారులకు వ్యతిరేకంగా ఈ పోరాటాలు కొనసాగాయని, తాడిత పీడిత వెట్టిచాకిరి విముక్తి కొరకు, భూమి, భుక్తి కొరకు కొనసాగిన మహత్తర పోరాటాలు భీంరెడ్డి నర్సింహారెడ్డి, మద్దికాయల ఓంకార్, మద్దికాయల లక్ష్మక్క, మల్లు స్వరాజ్యం, దేవులపల్లి వెంకటేశ్వర్లు, ధర్మభిక్షం, ముద్దు మొహినొద్దీన్, చాకలి ఐలమ్మ, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవిల నాయకత్వంలో కొనసాగాయని, లక్షలాది ఎకరాల భూములను నిరుపేదలకు పంపిణి చేసారని అన్నారు. ఇది కమ్యూనిస్టు పార్టీల ఘనత మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు, ఏఐసిటియు నాయకులు వెన్ను ఎల్లయ్య, బొలకొండ సూరయ్య, నేరడ వీరస్వామి, బాషబోయిన మల్లయ్య గూబ సమ్మయ్య దారావత్ రమేష్, అనూల రమేష్, జవ్వాజి వెంకన్న పాల్గొనా న్నరు.

# పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం

**నల్లబెల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
ప్రతి వ్యక్తి పౌష్టికాహారం అనునిత్యం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతోని జీవించవచ్చని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఝాన్సీ రాణి పేర్కొన్నారు. మండలంలోని రంగాపురం గ్రామంలో సర్పంచ్ చీకటి ప్రకాష్ అధ్యక్షతన అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహార వారోత్స వాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ చిన్నారులకు తల్లిపాలతో పాటు చిన్ననాటి నుండి పౌష్టికాహారం అందిస్తేనే బాల్య దశ నుండి పిల్లల పెరుగుదలకు దోహదపడతాయని ఆమె తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పౌష్టికాహార పదార్థాలను గర్భిణీలు తల్లులు పిల్లలు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. అనంతరం పౌష్టికాహార వారోత్స వాల సందర్భంగా చిన్నారులకు గర్భిణీలకు తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్లు రంగపల్లి ద్వారా ఆహార పదార్థాల ఉపయోగం ఏర్పాటు చేయడంతో ఈ కార్యక్రమం పలువురిని అలరించింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, స్థానిక అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు



గర్భిణీలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై ఏసిబి దాడులు హేమమైన చర్యలే

**నల్లబెల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగిస్తున్న వైయస్ జగన్ ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ వైఫల్యాలను ఎండ కడుతున్న ఏపీ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పై కావాలనే ఏసిబి దాడులు నిర్వహించడం హైమమైన చర్య అని తెలుగుదేశం పార్టీ మండల బాధ్యుడు మురికి రవీందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా



రవీందర్ మాట్లాడుతూ సుస్థిర ప్రభుత్వం సమర్ధపాలన అందించి అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఐటీ రంగంతో పాటు అనేక రంగాలలో అభివృద్ధి పరిచి ప్రపంచ పటంలో హైదరాబాద్ నగరాన్ని గుర్తింపు తెచ్చేలా తీసుకువచ్చిన ఏకైక వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని అలాంటి మమానుభావుడు పై నేలచరితగల వైఎస్ కుటుంబం. ఆధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలో భాగంగా అనేకసార్లు చంద్రబాబును ఇబ్బందులకు గురిచేసారని ఆయన దుయ్యబట్టారు. ఆంధ్రలోని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ జగన్ పాలనకు ప్రజలు చరమగీతం పాడతారని భయంతోనే కావాలని బాబుపై తప్పుడు కేసులు బనాయించి వారి ఆస్తులపై ఏసీబీ దాడులు జగన్ ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేరాలు-దారుణాలు

### తాళం వేసిన ఇంట్లో చోరీ

**ఖానాపురం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని ఓ ఇంట్లో దొంగలు తాళం పగలగొట్టి బంగారం ఎత్తుకుపోయిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ మాధవ్ తెలిపిన వివరాల ప్రకారం మండవ పద్మావతి తన కూతులు వద్దకి వెల్లి బుధవారం తిరిగి ఇంటికి రాగ తాళం పగలకొట్టి ఉండడంతో పోలీస్‌లకి ఫిర్యాదు చేశారని అన్నారు. ఇంట్లో వున్నా తులంన్నర బంగారం చోరీకి గురైనట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలు కరువు

**నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేకపోవడం వలన రోగులు ఇబ్బందులు పడుతున్నారని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్ ఆరోపించారు. బుధవారం ఆసుపత్రిని తనిఖీ చేయగా రోగులకు సరిపడా బెడ్లు లేవని ఒకే బెడ్‌పై ఇద్దరు రోగులను పడుకోబెట్టి సెలైన్ ఎక్కిస్తున్నారని అన్నారు. పేరుకే జిల్లా ఆసుపత్రి కానీ సౌకర్యాలు మాత్రం లేవని విమర్శించారు.



### ఆయుష్మాన్ భారత్‌ను ప్రజలు వినియోగించుకోవాలి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
మెరుగైన వైద్య సేవా కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుండే మల్లయ్య అన్నారు. పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ వైద్య ఆరోగ్య కార్యక్రమాన్ని బుధవారం చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని సరోజ ఆధ్వర్యంలో ఇందుకు సంబంధించిన పలు వివరాలు వెల్లడించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. కాగా మండలంలోని ఉన్నటువంటి పలు పల్లె దవఖానలో కూడా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు శ్రీధర్ రెడ్డి, సిబ్బంది స్వరూప రాణి, శారద తదితరులు పాల్గొన్నారు.

### గ్రామగ్రామాన బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

**దుగ్గొండి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
గ్రామగ్రామాన బిజెపి పార్టీని బలోపేతం చేసే విధంగా నిరంతరం సైనికుడిలా పాలుపడాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బుధవారం వివిధ పార్టీల నుండి రేవూరి సమక్షంలో పలువురు చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తను కంటికిరెప్పాలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నల్లబెల్లి సుదర్శన్, నాయకులు రడం రమేష్, గోగుల ప్రకాష్ రెడ్డి, అనగోని క్రాంతి, రడం రాజేందర్, సూరయ్య, కొమురెల్లి, కొత్తపల్లి రాజమౌళి, సౌడారపు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



# మునగ పంటతో రైతులకు ప్రయోజనం

-మహముత్తారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు -చిన్నసన్నకారు రైతులకు సబ్సిడీ వస్తుంది -ఆరోగ్య వరప్రదాయిని మునగ



మహముత్తారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

మునగ పంటతో రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని మహముత్తారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. మునగ పంట వేయడానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చిన్న సన్నకారు రైతులకు సబ్సిడీ వస్తుందని తెలిపారు. కావున మునగ పంట వేసుకునేందుకు రైతులు వారి సంబంధిత పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని కోరారు. ఈసందర్భంగా ఎంపిడిఓ ఆంజనేయులు మాట్లాడారు. మునగకాయలు, మునగ పువ్వులతో అనేక ఉపయోగాలు ఉన్నాయని, వేసవిలో శరీరానికి చలువ చేస్తుందన్నారు. మునగాకా యలు, మునగపువ్వులతో అనేక ఆరోగ్య సమస్యలు పరిష్కారం అవు తాయని వారు తెలిపారు. కావున సంబంధిత రైతులు ముందుకు వచ్చి ఆరోగ్యాన్ని మేలు చేసే మునగ పంటను పండించాలని వారు కోరారు.

## ఘనంగా ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు



కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

బీసీ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. ఈసందర్భంగా బీసీ కులసంఘాల నాయకులు మాట్లాడారు. బీసీల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల అభి .మాన పూలే జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అని అన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య, మేదరి(మహేంద్ర) సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్, యాదవ సంఘం సబ్ డివిజన్ అధ్యక్షులు ఆత్మకూరి స్వామి యాదవ్, ఆత్మకూరి కుమార్ యాదవ్, జిల్లెల మల్లేష్ యాదవ్, ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు వంగల జనార్ధన్ చారి, వంగల దేవేంద్రా చారి, గద్రెపల్లి రవీంద్రా చారి, ముత్తారం వెంకటేశ్వర చారి, చల్లేటి బ్రహ్మచారి, కుమ్మర సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి స్వామి, పద్మశాలి సంఘం నాయకులు పల్నాటి బలరాం, మేర సంఘం నాయకులు పెండ్యాల రాజయ్య, నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు కొయ్యల రాజయ్య, రజక సంఘం నాయకులు పున్నం శంకర్, బీసీ కులసంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అడప సంతోష్



మహముత్తారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

మహముత్తారం మండలకేంద్రంలో గత మూడు రోజుల నుంచి అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని చెప్పి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి నిరవధిక సమ్మె నిర్వహిఁచారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అడప సంతోష్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఐరెడ్డి జయప్రభ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం తీరుపై ఎన్నోమార్లు ధర్నా చేసినట్లు చెప్పారు. సానుకూలంగా కూడా డిమాండ్‌లను తెలిపినట్లు పేర్కొన్నారు. కానీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. అంగన్‌వాడీ టీచర్స్ జిల్లాల వారీగా రాష్ట్రంలో చర్చలు జరిపి 11నుండి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అంగన్‌వాడీ టీచర్లకు రూ.10లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు చెల్లించాలని కోరారు. ఫించన్ సౌకర్యం కల్పించాలని నిరసించారు. ఈనిరవధిక సమ్మెలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి చేయూత



కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో గడ్డం లచ్చయ్య యాదవ్ ఐటీవల మృతి చెందగా వారి దశదిన కర్మ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బియ్యంను అందజేసి చేయూతనిచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, పట్టణ అధ్యక్షుడు కొండ రాయమల్లు, మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, బూత్ అధ్యక్షులు గంట నరేష్, బొగ్గుల నాగరాజు తదితరులు ఉన్నారు.

## ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ కంచె

-మూలమలుపుపై కనబడని వాహనాలు



గణపురం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని మోడల్ పాఠశాలకు వెళ్లే రహదారి ట్రాన్స్ ఫార్మర్ కంచెకు పిచ్చిచెట్లు పెరగడంతో ప్రమాదకరంగా మారింది. ప్రధాన రహదారిపై పక్కన పెట్టిన ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ రక్షణ కవచంగా కంచె ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన కంచెకు పిచ్చి మొక్కలు ఏపుగా పెరుగ డంతో మోడల్ పాఠశాల నుండి వచ్చే వాహనాలకు కనబడకపోవడంతో ప్రమాదకరంగా మారింది. ప్రధాన రహదారిపై ఒకేసారి వాహనాలు రావడంతో వాహనదారులు ప్రమాదం భారిన పడుతున్నారు. విద్యుత్ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పిచ్చి మొక్కలను తొలగించాలనిప్రజలు కోరుతున్నారు.

## 15న మండల ఎస్‌జిఎఫ్ఐ క్రీడల ఎంపికలు

గణపురం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

గణపురం మండల ఎస్‌జిఎఫ్ఐ క్రీడలను 15వ తేదీ శుక్రవారం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి, ఎస్‌జిఎఫ్ చైర్మన్ చిలువేరు సురేందర్ తెలిపారు. మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అండర్ 14, అండర్ 17 సంవత్సరాల లోపు గల బాలబాలికలు పాల్గొనాలని మండల కన్వీనర్ సరిత తెలిపారు. ఈసందర్భంగా వివిధ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల క్రీడాకారులు తమ స్టడీ సర్టిఫికెట్‌లతో 15వ తేదీన జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో హాజరు కావాలని కోరారు.




## శుభానంద దేవి ధ్వజస్థంభ పునఃప్రతిష్టాపనలో పాల్గొన్న పుట్ట మధు



మహదేవపూర్(కాటారం), సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి అనుబంధ దేవాలయమైన శుభానంద దేవి అమ్మవారి ధ్వజస్థంభ పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో బుధవారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు ఆలయంలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహదేవపూర్ మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ధర్మకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర భజన మండలి ఎంపిక



రేగొండ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం భద్రాచలం నందు శ్రీ రామదాసు భజన మండలి ఆధ్వర్యంలో శ్రీరాముని జన్మ నక్షత్రం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో రెండు భజన మండలి ఎంపిక చేస్తున్నట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులు మాన్యపు సిద్ధేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. రేగొండ మండలంలోని నిజాంపల్లికి చెందిన శ్రీ విఘ్నేశ్వర భజన మండలిని ఎంపిక చేసినట్లు గ్రామ కమిటీ అధ్యక్షులు నాడ్తే సునీత భజన మండలి ఆధ్వర్యంలో భద్రాచలం శ్రీ సీతారాముల దేవస్థానం ఆవరణలో ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాందాటి రాజు, గండె లక్ష్మయ్య, విఘ్నేశ్వర భజన మండలి సభ్యులు పురుమాండ్ల రజిత, పెరుమాండ్ల స్వప్న, సరిత, బుల్లబోయిన పోషక చింతం స్వపూర తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణంకు సహాయ సాకారాలు అందిస్తా..

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



మహముత్తారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

మండలంలోని బోంగూడెం శ్రీ సీతారామంజనేయ స్వామిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. రామాలయం గుడి నిర్మాణం కొరకు తనవంతుగా సహాయం చేస్తామని ఆలయ కమిటీ సభ్యులకు సునీల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిజెపి మండల అధ్యక్షుడు పిల్‌మరి సంపత్, హర్ష, మానేటి శేఖర్, రాజుకుమార్, యువరాజ్, లక్ష్మణ్, రామ్, గుడి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవరోజుకు చేరిన కేయూ రిలే నిరాహార దీక్షలు

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :**
యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులర్ చేయాలని మాజీ అసోసియేట్ ప్రొ.డాక్టర్ ఎం.యాదగిరాచార్యులు డిమాండ్చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం కేయూలోని పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో యాదగిరాచార్యులు మాట్లాడుతూ గత 132రోజులనుంచి వివిధ రకాలుగా ఆందోళన, పోరాటాలు చేస్తున్నాకానీ ప్రభుత్వం దిగరాకపోవడం మూలంగా గత్యంతరం లేనిపరిస్థితుల్లో ఈ టెంట్ వేసి నిరసన తెలియచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి యూనివర్సిటీలో పనిచేస్తున్న



కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి పిలుపునిచ్చారు. సామాజిక కార్యకర్త రమేష్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చెప్పిందని ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్చేశారు. ఈరోజు దీక్షలో డాక్టర్ శ్రీధర్కుమార్ లోధ్, జరుపుల చందు, జి.కిషన్ కూర్చున్నారు. కార్యక్రమంలో డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ మధుకర్రావు, డాక్టర్ చంద్రశేఖర్, మంజుల, డాక్టర్ కల్పన, డా.అనిల్కుమార్, డా.సంగీత్కుమార్, డాక్టర్ భాగ్య, డా.సునీత, డాక్టర్ శ్రీధర్రావు, నాగయ్య, డాక్టర్ గడ్డం కృష్ణ, రాజన్బాబు, డా.వీణ, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ వీణ, డా.మధు, తూర్పాటి వెంకట్, మంజుల, సత్యజుల, వాణిశ్రీ, డా.కల్పన, డా.విజయ్కుమార్, రాజేష్రెడ్డి, దయాకర్, డాక్టర్ శ్రీదేవి, సరిత, కల్పన, భాస్కర్, చంద్రశేఖర్, విద్యాసాగర్, దయాకర్, విజయ్కుమార్, రమేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక -కొత్తపల్లి, దేవరాంపల్లి గ్రామాల్లో ఉచిత ఆరోగ్య వైద్య శిభిరం**

**కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక అన్నారు. బుధవారం కాటారం మండలంలోని కొత్తపల్లి, దేవరాంపల్లి గ్రామాల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాన్ని



నిర్వహించారు. ఏఎన్ఎంలు, ఆశాలు ఇంటింటా తిరిగి వివరాలు తెలుసుకొని రక్తపూతలు తీశారు. అలాగే డెంగీ జ్వరాలు ప్రబలకుండా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ కూడా నీరు నిల్వకుండా చూసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు మౌనిక, సుమన్, వందన, సిహెచ్ఓ నిర్మల, టి.నాగరాణి, పి.రజిత ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ గటిక నర్సయ్య వర్ధంతి వేడుకలు

**పర్వతగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, స్వాతంత్ర్య సమర యోధులు కామ్రేడ్ గటిక నర్సయ్య వర్ధంతి(32వ) బుధవారం చింతనెక్కొండలో ఘనంగా నిర్వహించారు.భారత కమ్యూనిస్టు నాయకులు కందిక చెన్నాకేశవులు నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం బ్రాంచి చింతనెక్కొండ అధ్యక్షులు గటిక మల్లయ్య ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కమ్యూనిస్టు నాయకులు భిక్షపతి ఆ పార్టీ కార్యకర్తలు 30 మంది హితకారిణి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు నాగెల్లి ఉప్పలయ్య, కుడికాల దుర్గయ్య, గటిక స్వామి, పుట్ట స్వామి, పర్తం ఎల్లస్వామి, నల్లపు లింగయ్య, తదితరులు 15 మంది కార్యక్రమంలో పాల్గొన్నారు.గటిక మల్లయ్య ఇంటివద్ద చెరువుకొమ్మున గల నర్సయ్య విగ్రహానికి గటిక మల్లయత్య , కందిచెన్నకేశవులు,బిక్షపతి తదితరులు పూలమాలలు ,పుష్పాలు సమర్పించి నివాళులర్పించారు.గటిక నర్సయ్య సేవలను కొనియాడారు,నర్సచ్చ ఆశయాలను సాధించాలని మల్లయ్య, చెన్నాకేశవులు ఉద్బోదించారు.

## యాకయ్య కుటుంబానికి అండగా ఉంటాం

**రాయపర్తి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



యాకయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అన్నారు.రాయపర్తి గ్రామ సర్పంచ్ గారే నర్సయ్య సోదరుడు,గ్రామ టిఆర్ఎస్ నాయకులు గారే యాకయ్య అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి పార్థివా దేహానికి ఆమె నివాళ్లు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రదాన కార్యదర్శి పూసమధు, సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ ఐత రాంచందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

**పర్వతగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
నారాయణపురం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష ఆరూరి రమేష్ శాసన సభ్యులు వర్ధన్నపేట, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల గ్రామ ఇంచార్జిలు కరిమిళ్ల దుర్గారావు, మండల సీనియర్ నాయకులు బాల్లే వెంటక్ రాజు మండల బిఆర్ఎస్ రైతు విభాగం అధ్యక్షులు బుధవారం పర్వతగిరి మండలంలోని నారాయణపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు గారి అధ్యక్షతన బొమ్మెర ఎకాంతం గౌడ్, ఎర్రబెల్లి వెంకటేశ్వర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ మరియు రామ్మోహన్ సర్పంచ్ ఆద్వర్యంలో సంక్షేమ పథకాలు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష మరియు ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రజలకు సంక్షేమ పథకాలు గృహలక్ష్మి, దళిత బంధు పథకం, బిసి బంధు పథకం, గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు అవగాహన కల్పించారు.బుధవారం సమావేశంలో కందికట్ల ప్రవీణ్, సోషల్ మీడియా మండల కమిటీ సభ్యులు, మూడు రమేష్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు, కందికట్ల స్కైలాబ్, మాజీ అధ్యక్షులు, జనగాం రాములు, మూడు సొమ్య, బొమ్మెర లింగ



మూర్తి, జెరుపోతుల భాస్కర్, కందికట్ల భాస్కర్, లునవత్ శ్రీను, మూడు శ్రీను, ముత్యాల రాజు, గడ్డం నరహరి, యలమకాంటి మోనోహర్ (డాక్టర్), మూడు భోజ్య, కత్తి సదయ్య, నాగపూరి రాజు, బందెల భాస్కర్, కందికట్ల శ్రీను, పాల్గొన్నారు.




## వినూత్న రీతిలో అంగన్వాడీల నిరసన



**పర్వతగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
పర్వతగిరి తహాసీల్దార్ ఆఫీస్ ముందు సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్లు బుధవారం చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన తెలిపారు.తమ న్యాయమైన కోరికలను వెంటనే తీర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రుక్మిణి, ఉపాధ్యక్షురాలు భవాని లక్ష్మిదేవి, కోశాధికారి లక్ష్మి, జిల్లా కమిటీ మెంబర్ అనిత, అంగన్వాడీ టీచర్లు స్వరూప, లత, నీలా,జ్యోతి, కవిత, శారద, విజయ, అరుణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు



**రాయపర్తి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
రాయపర్తి మండల బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గారే అశోక్ తండ్రి గారే యాకయ్య బుధవారం మరణించగా వారి పార్థివ దేహానికి బిజెపి జనగాం జిల్లా ప్రదాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి (కేఎస్ఆర్), బిజెపి ఉమ్మడి జిల్లా శిక్షణ తరగతులు ఇంచార్జి పాకనాటి దామోదర్ రెడ్డి నివాళులు అర్పించి బాదిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, బిజెపి వరంగల్ జిల్లా అధికారి ప్రతినిధి గడ్డం, బీజేవైఎం కాన్స్టెన్సీ కన్వీనర్ ఏనుగందుల శ్రావణ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పెండ్యాల గణేష్, సీనియర్ నాయకులు వాసు, బీజేవైఎం నాయకులు జక్కుల సందీప్, సదరపు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంట నివారణ టీకాలు

**రాయపర్తి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**
రైతులు పశువులకు సోకె గాలికుంట నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కందికట్ల స్వామి అన్నారు.బుధవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో పశు సందర్ధన శాఖ,జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సర్పంచ్ కందికట్ల స్వామి ఎంపిటిసి కందికట్ల రాధమ్మ రాజయ్య జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సోమశేఖర్ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ శిబిరానికి వచ్చిన 89 పాడి పశువులకు వైద్యులు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసే పశువులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.పశువులకు నట్టల నివారణ మందులు పంపీణీ చేసి,పశువులకి గాలికుంట,ఎల్ఎస్డి టీకాలు వేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ఎం.అనిల్, గోపాలమిత్రలు సిహెచ్ రమేష్, బి రమేష్, సిబ్బంది లక్ష్మణ్, సుమన్, శ్రుతి, బద్య గ్రామస్తులు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే సమీక్ష

**నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన బిటి అండ్ సిసి రోడ్ల నిర్మాణ పనుల పురోగతిపై అభివృద్ధి పనులపై బుధవారం పంచాయతీ రాజ్, ఐటిడిఏ, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖాధికారులతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ నర్సంపేట నియోజకవర్గంలోని రోడ్ల నిర్మాణ ఏజెన్సీలు మరియు అధికారులతో క్యాంపు కార్యాలయం నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో జీవో విడుదలైనటువంటి ప్రతి రోడ్డుకు టెండర్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. టెండర్ ప్రక్రియ పూర్తి అయినటువంటి రోడ్ల నిర్మాణాలను వేగవంతంగా నాణ్యత ప్రమాణాలతో, మన్నికతో కూడినటు వంటి నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నా అన్ని తండాలకు మంజూరు చేసిన నూతన బిటి రోడ్లను నాణ్యతా ప్రమాణాలతో, ప్రజలకు సౌకర్యంగా సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఏజెన్సీలకు, అధికారులకు మధ్య ఏలాంటి గ్యాప్ లేకుండా ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. నర్సంపేట మున్సి పాలిటీ అభివృద్ధి కొరకు ఇటీవల మంజూరైన రూ. 20 కోట్ల నిధులను పట్టణంలోని బిటి రోడ్ల మరమ్మత్తులు, అంతర్గత సిసి రోడ్ల మరమ్మత్తులు, డ్రైనేజీ పనుల నిర్మాణాలకు, ఉపయోగించాలని అన్నారు. పనుల నిర్మాణ విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోయిన, నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులు, సిబ్బందిపై తగు చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. పై సమీక్షలో ఈఈలు, డిఈలు, 6 మండలాల ఏఈలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంబాడి శివగణేష్

**నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

యూత్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నర్సంపేట మండలానికి చెందిన లక్నపల్లి గ్రామస్తుడు ఎంబాడీ శివ గణేష్ని నియమించినట్లు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సభ్యులు దొంతి మాధవ రెడ్డి తెలియజేశారు. తలఅనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శివకుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ మార్కెట్ ఛైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, నర్సంపేట కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ గౌడ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, ప్రదాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, వివిధ మండలాల ముువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, నరిగే ప్రవీణ్, పురుషోత్తం, సురేష్, దేశి సాయికిరణ్ పటేల్, సూదుల మమేందర్ యాదవ్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ నూతన ఉపాధ్యక్షులు ఎంబాడీ శివగణేష్ మాట్లాడుతూ తనకప్పగించిన విధులను బాధ్యతతో నిర్వహిస్తానని ఈ అవకాశాన్ని కల్పించిన పెద్దలు మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.



## ఆయుష్మాన్ భవను సద్వినియోగం చేసుకోవాలి



**దుగ్గొండి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంత ప్రజలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆయుష్మాన్ పై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతున్న తెల్లరేషన్ కార్డు ఉన్నవారు ఆయుష్మాన్ భవన్ కార్డును తీసుకోవాలన్నారు. ఈ కార్డుతో 5 లక్షల వరకు వైద్యం చేయించుకోవచ్చు అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్టు ప్రభుత్వ వైద్యసేవల గూర్చి అవగాహన పర్చారు. డాక్టర్ కిరణ్‌రాజ్, హెచ్ఈవో సాంబయ్య, డాక్టర్ ఉమా, స్టాఫ్ నర్స్ సబిత, హెల్త్ అసిస్టెంట్ రహ్మాన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం



**దుగ్గొండి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు నిరుపేదలకు వరంలాంటిదని జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో బుధవారం గృహలక్ష్మి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి గృహాలు అందేవిధంగా చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా ఉంటున్నాడన్నారు. పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, సర్పంచ్ మొగ్గం మహేందర్, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్ రావు, ఎంపీటీసీ పండి కుమారస్వామి, సింగతి రాజన్న, కంచరగుంట్ల శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంఘం అధ్యక్షునిగా యాకయ్య

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



తెలంగాణ ఉద్యమకారుల సంఘం నూతన మండల కమిటీని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ మేరకు డివిజన్ కమిటీ అధ్యక్షుడు టేకుల స్వామి ఆధ్వర్యంలో వారికి నియామక పత్రాలు అందించారు. అధ్యక్షులుగా కడగండ్ల యాకయ్య (లింగగిరి), ప్రధాన కార్యదర్శిగా కౌడగానే రాజీవీర్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన వారందరినీ ఏకం చేస్తామన్నారు. ఉద్యమ కార్యాలయంతో ముందుకు వెళ్తూ ఉద్యమకారుల సంక్షేమం అభివృద్ధి పై దృషిపెట్టాలన్నారు.

## శంకరం తండాలో తండాలో చిన్నారులకు అక్షరాభ్యాసం

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

మండలంలోని శంకరం తండా గ్రామపంచాయతీలో చిన్నారులకు బుధవారం అక్షరాభ్యాసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ కోడి మంజుల చిరుధ్యాన్యాల ప్రాముఖ్యత తల్లులకు తెలియజేశారు. ప్రతి తల్లి పోషకాహారం ఆరోగ్య తనిఖీలు తప్పనిసరిగా పాటించాలని చెప్పడం జరిగింది. ప్రతి ఇంట్లో తమ పెరటి తోటలో ఆకుకూరలు ముఖ్యంగా మొనగాకు కరివేపాకు పెంచుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూడిఎస్ వినోద, సుగణ, సుజాత, విజయ, రమ, కృష్ణవేణి, రజిత, పూల సంబలక్ష్మి, ఆశలు, తల్లులు పాల్గొన్నారు.






## ఎమ్మెల్యేకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేసిన 10వ వార్డు కౌన్సిలర్

**నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి నర్సంపేట 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ కృతజ్ఞతా భివందనాలు తెలియజేశారు. ప్రత్యేకంగా దినదినాభివృద్ధి చెందు తున్నటువంటి పట్టణంలోని 10వ వార్డు ఔట్స్కట్లో ఉన్నటువంటి వివేకానంద కాలనీ శివనగర్ పోచమ్మ కాలనీ ఏరియాలలో సిసి రోడ్స్ డ్రయినేజీల కొరకు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డెవలప్మెంట్ టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా ఒక కోటి 8 లక్షల 45 వేల రూపాయలను మంజూరు ఇవ్వడం జరిగింది. ఇట్టి నిధులను అతి త్వరలో మున్సిపల్ అధికారులు ఎస్టిమేషన్ చేసిన విధానంగా టెండర్కు పిలవడం జరుగుతుంది. అతి త్వరలో పనులు ప్రారంభించి ముందు వరుసలో నిలవాలని గౌరవ ఎమ్మెల్యే చెప్పడం జరిగింది. ఇందుకు కృతజ్ఞతగా వార్డులోని మేధావులు విద్యావంతులు వ్యాపారస్తులు యూత్ నాయకులు ప్రత్యేకంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి పూలబొకే ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, వార్డులోని మేడవరపు కమలాకర్ రావు, దారా గణేష్, పాషికంటి రమేష్, కాంతారావు, దేవేందర్ రావు, సాంబయ్య, పిఈటి పరాశకం సదానందం, చంద్రమౌళి, భిక్షపతి, కోడెం సారాంగపాణి, వల్లాల జనర్ధన్, ఆరేపల్లి బాబు, పస్లం ఎల్లస్వామి, షేర్ల శ్రీనివాస్, పస్తం కృష్ణ, ఆవుల శ్రీకాంత్, దోర్నాల రవి, పస్తం రాము, పస్తం ఆకాష్, పస్తం హనుమంతు, తురపాటి అబ్బుస్, ఆరెపల్లి కిరణ్, వలస ఆదినారాయణ, తదితర వార్డు ముఖయ నాయకులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణేశ్వరుడుగా రాజరాజేశ్వరుడు

**నల్లబెల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



శ్రావణమాసం చివరి బుధవారం మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో రాజరాజేశ్వరుడు అన్నపూర్ణేశ్వరునిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవాలయ అర్చకులు శ్రీనివాస శర్మ స్వామివారిని అన్నముతో అలంకరించి చందనాది విభూదితో పాటు బిల్వ దళాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఈ అలంకరణ భక్తులను అలరించింది. అనంతరం అఖండ హారతిని పార్వతి సమేత రాజరాజేశ్వరునికి అందజేసి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులే కాక వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెడీమేడ్ డ్రెస్సెస్ నూతన అధ్యక్ష ఎన్నిక

**నర్సంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణం యందు బుధవారం రెడీమేడ్ డ్రెస్సెస్ యూని యన్ నర్సంపేట 35 మంది సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా అధ్యక్ష పదవి ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పుట్టా సాంబమూర్తి రమ్య డ్రెస్సెస్, ప్రదాన కార్యదర్శి పంబి వంశీ వంశీ డ్రెస్సెస్, కోశాధికారి కందగట్ల రాజేందర్ అంజలి డ్రెస్సెస్ సభ్యులు వీరిని 3 సంవత్సరాల కాలపరిమితిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ కళాశాల ధరలతో ఆనందం వ్యక్తపరచగా నూతన అధ్యక్షులు పుట్ట సాంబమూర్తి మాట్లాడుతూ రెడీమేడ్ డ్రెస్సెస్ యూనియన్ నర్సంపేట వస్త్ర నిలయం యాజమానులు అందరూ యూనియన్‌లో కట్టుబడి క్రమశిక్షణతో నియమ నిబంధనలు పాటిస్తూ వినియోగదారులకు ప్రజలకు సేవ అభినందనలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్కె అర్షద్, కొప్పు అశోక్, సముద్రాల స్వామి, కొల్హాపురం రమేష్, పొదిల రవీందర్, చందన శ్రీనివాస్, సబ్బని ఎల్లయ్య, సయ్యద్ , ముక్కురం పుట్ట రవి, బింగి ఉమేష్, సంగేపు పూర్ణచందర్, బింగి రాజనర్సయ్య, యువతి గోపి, నాగన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా సీతక్కదే గెలుపు

## కాంగ్రెస్‌లో బారీగా చేరికలు

**మంగపేట సెప్టెంబర్13, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని కమలాపురంలో సుమారు 50మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ములుగు ఎమ్మెల్యే, ఆల్ ఇండియా మహిళా ప్రధాన కార్యదర్శి సీతక్క పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో సీతక్కను గెలిపించడమే ధ్యేయమన్నారు.

బుధవారం మంగపేట మండలం కమలా పుర ంలో భగత్‌సింగ్ కాలనీ, ఎస్సీ వాడలో చింత చంద్రావతి ఆధ్వర్యంలో సుమారుగా 50మంది బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని సీతక్క పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఎన్నికలు వస్తున్నాయంటే అధికార పార్టీ నాయకులు గ్రామాల్లో తిరుగుతూ ఓట్లు అడుగుతున్నారని ప్రజలకు కష్టాలు వస్తే కన్పించని బిఆర్ఎస్ నాయకులు ఎన్నికలు వస్తే జలు గుర్తుకు వస్తారని అటువంటి వారి మాటలు నమ్మ వద్దని నిత్యం ప్రజల్లో ఉంటూ, పదవులతో సంబంధం లేకుండా ప్రజా సేవ చేస్తున్న తనకే మరోసారి అవకాశం ఇవ్వాలని సీతక్క కోరారు. 5 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చేవారి మాటలు వింటే ఏమి జరుగుతుందో అందరికీ తెలుసునన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, జిల్లా అధికార



ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తూడి భగవాన్‌రెడ్డి బీసీసెల్ ఉపాధ్య క్షులు పెద్ది నర్సింహారావు, ఎస్టీసెల్ జిల్లా ప్రధా న కార్యదర్శి లావుడ్య శ్యాంలాల్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటే శ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, గ్రామ అధ్యక్షులు బేవర సత్యనారాయణ, మండల మహిళా అధ్యక్షురాలు చింత చంద్రావతి, సీనియర్ నాయకులు తాలూకా సంపత్, తోట అశోక్, గూడూరు రంజీత్, చింతా శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# " స్వచ్ఛ సర్వేక్షన్ " అవార్డు అందుకున్న సర్పంచ్

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 అవార్డును ఏటూర్‌నాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి మరియు కార్యదర్శి రమాదేవి లను బుధవారం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ములుగు జిల్లా అధనపు కలెక్టర్ డిఎస్.వెంకన్న శాలువాలతో సన్మానించి అవార్డులను అందజే



శారు. స్వచ్ఛతా కార్యక్రమాలలో మంచి పురో గతిని చూపిన గ్రామాలకు కేంద్రం స్వచ్ఛ సర్వే క్షన్ గ్రామీణ్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగాంగా ఏటూర్‌నాగారం మేజర్ గ్రామ పంచాయతీ ఎంపికైంది. ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించడంలో పరిశుభ్రమైన గ్రామాలను రూపొందించడంలో స్వచ్ఛ సర్వేక్షన్ కీలకమైనది. ఈసందర్భంగా సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి మాట్లాడుతూ ఈ అవార్డు మన గ్రామానికి రావడం ఎంతో సంతోషకరమని, అవార్డు రావడానికి సహకరించిన ఏటూం ˉనాగారం పాలకమండలి సభ్యులకు, పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిడీవో కుమార్ పాల్గొన్నారు.

# శ్రీధర్‌బాబు చొరవతో చెరువుల మరమ్మతులకు నిధులు విడుదల

**-కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య**

**కాటారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో తెగిపోయిన వీరాపూర్, గూడూర్, రుద్రారం చెరువులకు నిధులు విడుదల కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయ కులు ప్రకటించారు. బుధవారం కాటారం మండ లకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య మాట్లాడారు. చెరువులు తెగిపోయి వేలాది ఎకరాల పొలాలు నిరుపయోగంగా మారి, ఈప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోతున్న ఇద్దరు జడ్పీ ఛైర్మన్‌లు ప్రభుత్వంలో ఉండి పట్టించుకోకపోవడంతో, అసెంబ్లీలో తన గలం, వాని, వినిపించి చెరువుల మరమ్మతులకు నిధులు సాధించిన శ్రీధర్‌బాబుకు ఈప్రాంత ప్రజలు రుణపడి ఉంటారన్నారు. కోట్ల రూపాయలతో దశాబ్ది ఉత్సవాలు, చెరువుల వద్ద, అన్నారం బ్యారేజ్ వద్ద నిర్వహించిన ఈ ప్రభుత్వం, తెగిపోయిన చెరువులని పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. ఎన్నికల స్టంట్‌లో భాగంగా బిసీ, దళిత, మైనారిటీ బంధులు, గృహలోక్ష్మ లాంటి స్కీములు ప్రకటించిర కేసి ఆర్‌ను ప్రజలు నమ్మరని అన్నారు. ఈసమా వేశంలో ఎంపిపి సమ్మయ్యతో పాటు మల్హార్‌రావు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య,



యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, సర్పంచ్‌లు విలాస్ రావు, అంగజాల అశోక్ కుమార్, ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, కుమ్మరి అశోక్, కొట్టె శ్రీహరి, కొట్టె ప్రభాకర్, సత్యనారాయణ, చక్రపాణి, కిరణ్, ఫృధ్వీ, రాజేష్, శషి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు

**మండల వైద్యాధికారి డాక్టర్ సుకుమార్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

మండలంలోని చల్వా యి గౌరరం గడ్డలో బుధవారం వైద్య శిబిరాలను నిర్వహి ంచినట్లు, మండల వైదాధికారి డాక్టర్ సుకుమార్ అన్నారు. సీజన్ వాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామ గ్రామాన తిరుగుతూ ఆరోగ్య వివరాలు సేకరిస్తూ, అనారోగ్యంగా ఉన్న ప్రజలను ట్రీట్మెంట్ అందిస్తూ నామని, అందులో భాగంగానే మండలంలో డాక్టర్ సుకుమార్ ఆధ్వర్యంలో గౌరవం గడ్డ విలేజ్‌లో బుధవారం నాడు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా ఎల్ హెచ్ పి డాక్టర్ అనూష చల్వాయి ఆధ్వర్యంలో సుమారు 66 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని, బీపీ పేషేంట్లు మరియు ఆరు షుగర్ పేషేంట్లను చూడడం జరిగింది. మండలంలో అన్ని ఆరోగ్య కేంద్రాలలో రక్త పరీక్షలు మూత్ర పరీక్షలకు చేయించుకోవడానికి అన్ని అందుబాటులో ఉన్నాయని సరైన టైంలో టెస్టులు చేసుకోని ట్రీట్మెంట్ చేయించుకోవాలని డాక్టర్ సుకుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సదానందం, సురేష్, హెల్త్ అసిస్టెంట్ జంపయ్య, కృష్ణయ్య, ఏఎన్ఎం కాలిక ఆశాలు, సరోజిని, సమత తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా చికెన్ సెంటర్ల నిర్వహణ

**కలెక్టర్ ఆదేశాలను అమలు చేసిన ఈవో**

**అధిక ధరకు విక్రయిస్తే ఈవో శరత్ బాబు కఠిన చర్యలు తప్పవు**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



గోవిందరావుపేట మండలంలోని పసర నాగారం గ్రామపంచాయితీ పరిధిలో నిర్వహిస్తున్న చికెన్ సెంటర్లను కార్యదర్శి శరత్‌బాబు ఆధ్వర్యంలో కోళ్లకు సంబంధించిన ట్రేలను తొలగించి, పసర పోలీస్ స్టేషన్‌లో ఉంచినాము అని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి రామాలయం గుడికి సమీపంలో ఉన్న సెంటర్‌లని తొలగించాలని, అక్కడ ఉన్న చికెన్ సెంటర్ల వ్యర్థాల వల్ల చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నామని స్థానికులు చేసిన ఆరోపణలపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే చికెన్ ట్రేడింగ్‌ను ఆపివేయాలని, శుభ్రం చేసిన చికెన్ మాత్రమే షాప్‌కి 20 కేజీల చొప్పున ఉండాలని, సూచించిన మేరకు స్థానిక ఈవో కలెక్టర్ ఆదేశాలను నోటీసులు ద్వారా తెలియజేశారు. చికెన్‌ను అధిక ధరలకు విక్రయిస్తే స్థానికులు వెంటనే గ్రామపంచాయితీ సిబ్బందికి సమాచారం ఇస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, 20కిలోలకు మించి ఉంచిన కోళ్లను విక్రయించిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని స్థానికులకు చుట్టుపక్కల వాళ్లకు తెలియజేసినారు.

# ములుగు వార్త

## కలాం ఫౌండేషన్ వ్యవస్థాపకులను అభినందించిన ఉపాధ్యాయులు

**అవార్డులతో మరింత బాధ్యత పెరిగింది**

**జిల్లా ఉత్తమ స్థాయి అవార్డు గ్రహీతలు**



**ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :**

కలాం ఫౌండేషన్ స్థాపించి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న వ్యవస్థాపక అధ్యక్షులు ఎండీ. సర్వర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కొండపర్తి సదయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం లను జిల్లాలోని జిల్లా స్థాయి అవార్డు గ్రహీతలు శాలువా, మెమెంటో లతో సత్కరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ ములుగు జిల్లాలో 30 సెప్టెంబర్ 2018న ఒక మంచి సంకల్పంతో ముగ్గురి కృషి ఫలితంగా ఫౌండేషన్‌ను స్థాపించారని, మారు మూల ప్రాంతంలో పుట్టి కష్టపడి ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూనే సమాజ సేవ చేయడం అభినందనీయమని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని, సమాజ సేవలో తమను సూ ఫ్రర్తిగా తీసుకుంటామని అన్నారు. మాకు ఇచ్చిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో మాకు మరింత బాధ్యతను పెంచినట్లయిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి గడ్డం వెంకటేశ్వర్లు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, మైనార్టీ స్కూల్ వెంకటాపూర్ ప్రిన్సిపాల్ వందన, ఉపాధ్యాయులు పద్మాకర్ రెడ్డి, బాలాజి రవి, హట ్కర్ సమ్మయ ్య, కోరగట్ల రవీందర్, గుగులోత్ రాందేవ్, పర్వతాల సతీష్, ఇర్సవడ్ల జగన్, బండారి రాజమౌళి, హేమలత, షర్మిల, రామారావు, చల్ల భాస్కర్ రెడ్డి, కరుణాకర్, కుమార్ పాడియా, శ్రీనివాస్ నాయక్, భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనులకు ఆటంకం పట్టించుకోని అధికారులు

**మంగపేట సెప్టెంబర్13, ప్రభాతవార్త**



రైతుల కనీస అవసరాలను ప్రభుత్వం, అధికారులు పట్టించు కోవడం లేదని రోడ్లన్నీ బురదమయంగా మారాయని, వ్యవసాయ పనులకు ఆటంకం కలుగుతుందని దీనితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుని సోషల్ జస్టీస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు తలారి సుబ్బయ్యనాయుడు బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. రాంనగర్ రోడ్డు నుండి కోయగూడ ఎల్లాపూర్ నుండి కమలాపురం వెళ్ళు ఆర్అండ్‌బీ రోడ్డు ఏటూర్‌నాగారం ప్రధాన రహదారి రోడ్డు వరకు వెళ్ళే ఇంటర్నల్ రోడ్డు బుదరతో అధ్వన్నంగా మారిందని కొన్ని వందల ఎకరాల్లో వ్యవసాయం చేయడానికి ఏటూర్‌గారం, మంగపేట సరిహద్దు మండల గ్రామాలకు చెందిన చిన్న సన్నకారు రైతులు ప్రధానంగా ఈరహదారి నుండే వెళ్ళు తుంటారు. ఎక్కడ ఎక్కడో లక్షల కోట్లు పెట్టి ప్రాజెక్టులు, కార్యాలయాలు, దర్బారులు కట్టుకుంటున్న ప్రభుత్వ యంత్రాంగం రైతులకు కనీస అవసరాల కోసం ఇంటర్నల్ రోడ్లు కల్వర్టులు నిర్మించక పోవడం వలన వర్షాకాలంలో పడిన వర్షాలకు రోడ్లు చిత్తడి చిత్తడిగా మారుతుందని నీళ్ళు పొలాల మీదకు రోడ్ల మీదకు వచ్చి దయనీయంగా మారుతున్నాని సుబ్బయ్యనాయుడు ఆరోపించారు. వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం కలుగుతుందని అన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి బురదమయంగా ఉన్న మట్టి రోడ్లను బీటీ లేదా సీసీ రోడ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

## దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది యువతే...

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని, క్రమశిక్షణ, నిరంతర శ్రమతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ అన్నారు. బుధవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌లో యూత్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా సుమారు 1000మంది యువ విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలు, నివారణ, ట్రాఫిక్ ఉల్లంఘన, షీటీం, ర్యాగిగ్, వివిధం అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది యువతేనని, చెడు వ్యసనాలకు లోనై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు. ర్యాగింగ్ అనేది ఒక విష సంస్కృతి అని విద్యార్థులు దానిని విడనాడి, జీవితంలో ఉన్నతంగా ఎదిగి, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఎస్పీ అన్నారు. ముఖ్యంగా యువత సెల్‌ఫోన్‌ను సరైన రీతిలో వినియోగించాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు, యువత తగిన అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు. ప్రజలు, యువత తమ వ్యక్తిగత వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని, ఇటీవల కాలంలో కొత్త పద్ధతుల్లో మహిళలను, యువతను, విద్యార్థులను, ప్రజలను సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేస్తున్నారని, తగు జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్పీ వెల్లడించారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే పోలీసులను ఆశ్రయించాలని అలాగే వీలైనంత తొందరగా 1930టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని, తద్వారా పోయిన డబ్బులు తిరిగి వస్తాయని ఎస్పీ తెలిపారు. యువత డ్రైవింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలని, తప్పకుండా హెల్మెట్ ధరించాలని అన్నారు. ఓవర్



స్పీడ్ రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేసి ప్రాణాలు బీదికి తెచ్చుకోవద్దని ఎస్పీ సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును పాడు చేసుకోవద్దని, మత్తుకు దూరంగా ఉండాలని ఎస్పీ కోరారు. ఎక్కడైనా మత్తు పదార్థాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు అందించాలని, సమాచారం అందించాలని, అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో షీటీం విభాగం పని చేస్తోందని, ఆపదలో మహిళలు, యువతులు, బాలికలు షీటీమ్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జీవితంలో సమస్యలు వస్తాయని, సమస్యలకు చావు పరిష్కారం కాదని, చిన్నచిన్న విషయాలకు యువత ఆత్మహత్య చేసుకోవద్దని, సమస్యలు ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పరితపిస్తారని, తల్లిదండ్రుల కలలని నెరవేర్చాలని, ఒక లక్ష్యం ఏర్పరచుకొని దాన్ని చేరుకునేంత వరకు విరమించొద్దని అన్నారు. 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకొని, బాధ్యతగా ఎన్నికల్లో ఓటు వేయాలని ఎస్పీ కరుణాకర్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాసులు, భూపాలపల్లి, కాటారం డిఎస్పీలు అద్లూరి రాములు, గడ్డం రామ్మోహన్ రెడ్డి, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్ఐలు, సుమారు వెయ్యిమంది యువ విద్యార్థులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హజరు కావాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

## రేపు గంట ముందుగా పరీక్షా సెంటర్‌కు చేరుకోవాలి

## బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో మాత్రమే పరీక్ష రాయాలి



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

సెప్టెంబర్ 15రేపు ఉదయం 9:30నిమిషాల నుండి 12గంటల వరకు, మధ్యాహ్నం 2:30నిమిషాల నుండి 5గంటల వరకు నిర్వహించు టెట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో, ముందస్తుగా పరీక్షా సెంటర్లకు చేరుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8:30గంటల నుండి 9:15వరకు, మధ్యాహ్నం 1:30గంటల నుంచి 2:15గంటల వరకు పరీక్షా సెంటర్‌లోనికి అనుమతి ఉంటుందని, సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఉండదని, అభ్యర్థులు విషయాన్ని గమనించి పరీక్షా సమయానికి ముందస్తుగా వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాయాలని తెలిపారు. టెట్ పరీక్షకు హాజరగు అభ్యర్థులు ఏదైనా డేటా తప్పు అని గుర్తించినట్లయితే వారి భాష, మీడియం, సబ్జెక్ట్ మినహా పరీక్ష సమయంలో నామినల్ రోల్ కమ్ హాజరు షీట్లో అవసరమైన సవరణలు చేచవచ్చని అన్నారు. హాల్ టికెట్‌పై ఫోటో/సంతకం లేని అభ్యర్థులు గెజిటెడ్ అధికారి చేత ధృవీకరించబడిన 3పాస్‌ఫోర్ట్ సైజ్ ఫోటోలను జిల్లా విద్యాశాఖ అధికారితో కౌంటర్ సైన్ చేయించి హాజరు కావాలని అన్నారు. అభ్యర్థులు తమ వెంట ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, లాగరిథమ్ పట్టికలు, కాలిక్యులేటర్, పెజర్, సెల్‌ఫోన్ తీసుకొని రావద్దని, పరీక్షా హాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఏదైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే పబ్లిక్ ఎగ్జామినేషన్స్ ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ కేసు బుక్ చేయబడుతుందని అన్నారు. జిల్లాలో 6పరీక్షా కేంద్రాలలో ఉదయం 1421మంది అభ్యర్థులు, మధ్యాహ్నం 1178మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే సమయంలో క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపనున్నందున అభ్యర్థులు ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్‌లు వెంట తీసుకొని రావద్దని అభ్యర్థులకు తెలిపారు. అభ్యర్థులు ఓఎంఆర్ షీట్‌పై సూచనలు చదవాలని, ప్రతి అభ్యర్థి తనతో పాటు రెండు చక్కటి బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులు, రైటింగ్ ప్యాడ్ తీసుకురావాలని, ఇతర రంగు పెన్ అనుమతించబడదని అన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తగా కేసీఆర్ తొత్తుగా వ్యవహారిస్తున్న కేయు వైస్ చాన్స్‌లర్

ప్రభాతవార్త–హన్మకొండ:

బిఆర్ఎస్ కార్యకర్తగా కేసీఆర్ తొత్తుగా వ్యవహారిస్తున్న కేయు వైస్ చాన్స్ లర్..యునివర్శిటీలో విద్యార్థులు చేస్తున్న దీక్ష శిబిరంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్షా సమావేశం బుధవారం విష్ణుప్రియ గార్డెన్స్‌లో నిర్వహించారు.హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షా సమావేశానికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి,వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వీ,మాజీ మంత్రి వర్యులు పార్లమెంట్ ఇంచార్జి సంభాని చంద్రశేఖర్,టిపిసిసి ఉపాధ్యక్షులు బండ్రు శోభా రాణి హాజరైనారు.కాకతీయ యూనివర్శిటీలో పిహెచ్‌డి అడ్మిషన్ల ప్రక్రియపై నిరసనగా చేసిన యూనివర్శిటీ విద్యార్థులపై జరిగిన అమానుష దాడికి నిరసనగా కేయు జేఏసి ఐక్య విద్యార్థి సంఘాల అధ్వర్యంలో గత కొన్ని రోజులుగా దీక్షలు చేపడుతున్నారు.టిపిసిసి అధ్యక్షులు ఎ రేవంత్ రెడ్డి యూనివర్శిటీలో విద్యార్థులు చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన విద్యార్థులపై దాడులకు పాల్పడడం దురదృష్టకరం అని అన్నారు.తెలంగాణ కోసం మలి దశ ఉద్యమంలో ఎన్నో ఉద్యమాలు చేసి పోరాడిన విద్యార్థి సంఘాల నాయకులను అణిచివేసే ధోరణి మానుకోవాలి.ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రము కోసం ఉద్యమం ప్రారంభించింది.కాకతీయ యూనివర్శిటీ నుండే ఇప్పుడు ఇదే కాకతీయ యునివర్శిటీ నుండి నీ దురహంకార,నియంత పాలన నుండి విముక్తి కల్గించడానికి విద్యార్థులు పోరాటానికి సన్నద్ధం అయితారు గుర్తుంచుకోమన్నారు.యూనివర్శిటీ లో జరుగుతున్న అక్రమాలకు,లోపాలను ప్రశ్నించిన విద్యార్థులపైపోలీసులు భౌతిక దాడులు,థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఇబ్బంది పెట్టారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని,మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల హామీలను విస్మరించిన కేసీఆర్‌ను గద్దె దించే సమయం ఆసన్నమయింది.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పార్టీలు ప్రజలను మభ్యపెట్టి హామీలు గుప్పిస్తున్నారు.అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కుతారు తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.అలాంటి కాంగ్రెస్ పార్టీకి మనం పూర్వ వైభవం తేవాలంటే ఈ సారి మనం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలి.బిజెపి బిఆర్ఎస్ ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీ అంటేఎందుకు భయపడుతున్నాయి.తప్పు చేస్తేనే కదా వారు భయపడి ఎక్కడ మమ్ములను నిలదీస్తారానో మమ్ములను ముందుస్తు అరెస్టులు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎంఎల్సి కొండా మురళీదర్ రావు, టిపిసిసి ప్రచార కమిటీ కో కన్వీనర్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్, టిపిసిసి ఉపాధ్యక్షులు వేం నరేందర్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి కూచన రవళి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మహబూబబాద్ జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, జనగాం జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, టిపిసిసి ప్రదాన కార్యదర్శి దొమ్మాటి సాంబయ్య, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ రియాజ్, నియోజకవర్గ బాధ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.



# కలాం ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## ములుగు జిల్లాలోనే పలువురికి ఆదర్శం

## 60 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

## ములుగు జిల్లా అడిషనల్ (రెవెన్యూ) కలెక్టర్ వెంకన్న

## ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని






ములుగు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :

కలాం ఫౌండేషన్ స్థాపించి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న వ్యవస్థాపక అధ్యక్షులు ఎండీ. సర్వర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కొండపర్తి సదయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సత్యేంద్రం లను జిల్లాలోని జిల్లా స్థాయి అవార్డు గ్రహీతలు శాలువా, మెమొంటో లతో సత్కరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ ములుగు జిల్లాలో 30 సెప్టెంబర్ 2018న ఒక మంచి సంకల్పంతో ముగ్గురి కృషి ఫలితంగా ఫౌండేషన్‌ను స్థాపించారని, మారు మూల ప్రాంతంలో పుట్టి కష్టపడి ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూనే సమాజ సేవ చేయడం అభినందనీయమని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని, సమాజ సేవలో తమను సూ ర్తిగా తీసుకుంటామని అన్నారు. మాకు ఇచ్చిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో మాకు మరింత బాధ్యతను పెంచినట్లయిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి గడ్డం వెంకటేశ్వర్లు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, మైనార్టీ స్కూల్ వెంకటాపూర్ ప్రిన్సిపాల్ వందన, ఉపాధ్యాయులు పద్మాకర్ రెడ్డి, బాలాజి రవి, హట క్ర్ సమ్మయ య్య, కోరగట్ల రవీందర్, గుగులోత్ రాందేవ్, పర్వతాల సతీష్, ఇర్సవడ్ల జగన్, బండారి రాజమౌళి, హేమలత, షర్మిల, రామారావు, చల్ల భాస్కర్ రెడ్డి, కరుణాకర్, కుమార్ పాడియా, శ్రీనివాస్ నాయక్, భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దే భూమి రిజిస్ట్రేషన్

గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



లేవలేని స్థితిలో ఉన్న ఓ వృద్ధురాలికి చెందిన భూమి గిఫ్ట్ రిజిస్ట్రేషన్‌ను అధికారులు ఆమె ఇంటికే వెళ్లి చేసిన సంఘటన మండలంలోని మదనాపురం గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన లింగాల కౌసల్య అనే శత సంవత్సర వృద్ధురాలు తన పేరు మీద ఉన్న ఒక ఎకరం వ్యవసాయ భూమిని తన కుమారుడు, గ్రామ సర్పంచ్ రణధీర్‌రెడ్డి పేరు మీదికి బదలాయించే క్రమంలో గిఫ్ట్ రిజిస్ట్రేషన్ కొరకు గూడూరు తహసిల్దార్‌కు ధరఖాస్తు చేసుకుంది. మంచానికే పరిమితమై ఉన్న ఆ వృద్ధురాలు కార్యాలయానికి రాలేని పరిస్థితిలో తహసిల్దార్ అశోక్‌కుమార్ తన సిబ్బందితో కలిసి బుధవారం స్వయంగా వారి ఇంటికి వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియను అక్కడే పూర్తి చేసారు.

# వాడివేడిగా బల్దియా కౌన్సిల్ సమావేశం

### బిజేపీ కార్పొరేటర్ల నిరసన
### రసాభాస మధ్య 10 ఎజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం
### రెండేళ్లలో వేల కోట్లలో నగరాభివృద్ధికి అంతంత మాత్రమే
### నత్తనడకన స్మార్ట్ సిటి అభివృద్ధి పనులు
### కొన్నిచోట్ల శిలాఫలకాలు, ప్రారంభోత్సవాలకే పరిమితం

**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ సెప్టెంబర్ 13**

గ్రేటర్ వరంగల్ బల్దియా కౌన్సిల్ వాడివేడిగా సాగింది. బుధవారం నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిల్ ముందు ఉంచిన 10 ఏజెండా అంశాలు బిజేపి, కాంగ్రెస్ నిరసనల మధ్య కౌన్సిల్ ఆమోదం తెలిపింది. 9 సంవత్సరాల్లో ప్రగతి, సిఎంఎ, స్మార్టు సిటి, తదితర పథకాల కింద 4500 కోట్లతో గ్రేటర్ వరంగల్ మహానగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. బిజేపి, కాంగ్రెస్ కార్పొరేటర్లు సభ మధ్యలో మాట్లాడుతూ నగరంలో స్మార్ట్ సిటీ పనులు నత్తనడకన సాగతున్నాయని, నగరం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. కేవలం కొన్ని డివిజన్లు మాత్రమే అభివృద్ధికి నోచుకున్నాయన్నారు. వేల కోట్లు నిధులు మంజూరు అయినప్పటికీ నగర అభివృద్ధి అంతంత మాత్రమే అన్నారు. ముఖ్యంగా అధికారి పార్టీ పక్షపాతంగా వ్యవహరిస్తూ నగరంలో బిజేపి, కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందిన డివిజన్లలో కనీసం లక్షల్లో కూడా అభివృద్ధి పనులు జరగలేదని ఆయా డివిజన్ల కార్పొరేటర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మేయర్ పోడియం వద్ద నిరసన వ్యక్తం చేశారు. రసాభాస మధ్య కౌన్సిల్ సభను ఉద్దేశించి మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సిఎం కెసిఆర్ రాష్ట్ర బడ్జెట్ నుంచి వరంగల్ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. గత 9 ఏండ్లుగా పట్టణ పనులు జరుగుతున్నాయన్నారు. వరంగల్ చరిత్రలో ఎన్నడు లేని విధంగా 4500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ పే స్కేల్ ప్రకటించడంతోపాటు దీని ద్వారా కార్పొరేషన్‌లోని 25 మంది సిబ్బందిని ఉద్యోగ క్రమబద్ధీకరణ చేసిన సిఎం కేసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. పలువురు





కార్పొరేటర్లు మాట్లాడుతూ నగరంలో పలుడివిజన్లలో శంకుస్థాపన చేసిన శిలాఫలకాలకే పరిమితం అయ్యాయని, అభివృద్ధి పనులు ఎక్కడిక్కడే ఆగిపోయాయన్నారు. అలాగే నగరంలో డివిజనన లవారీగా నీటిసరఫరా సమస్యలు, పట్టణంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, మిషన్ భగీరథ ద్వారా పైప్‌లైన్ల లీకేజీల వలన లనీరు కలుషితం అవడమే కాకుండా కొన్నిచోట్ల రోడ్ల మీద నీరు నిలిచి మంచినీరు కలుషితం అవుతుందన్నారు. సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో తాగునీరు అందడం లేదన్నారు. కొన్ని డివిజనల్లో మాత్రమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అధికార పార్టీ కార్పొరేటర్లతో పాటు ఇతర పార్టీల కార్పొరేటర్లు బహిరంగంగా విమర్శిస్తున్నారు. డివిజన్ల వారీగా సుమారుగా 18నెలల క్రితం కొన్నిచోట్ల కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభోత్సవం చేసిన అభివృద్ధి పనులకు బల్దియాలో నిధులు లేవనే ఆరోపణలతో కాంట్రాక్టర్లు కూడా ముందుకు రావడం లేదన్నారు. కొంతమంది కాంట్రాక్టర్లకు బిల్లలు కూడా చెల్లించకపోవడంతో పనులు ఆగిపోతున్నాయన్నారు. అ ధికారుల నిర్లక్ష్యం వల్ల డివిజన్లలో కోతులు, పారిశుధ్యం, కోతులు, కుక్కలు, పందుల బెడద ఉందన్నారు. సిసిరోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీల నిర్మాణం, అంతర్గత రోడ్ల, మంచినీటి పైప్‌లైన్ల కనెక్షన్లు, తదితర సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, కార్పొరేటర్ల, బల్దియాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు, పబ్లిక్ హెల్త్, టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, ఎన్‌పిడిసిఎల్, వైద్య ఆరోగ్య శాఖాధికారులు పాల్గొన్నారు.






# వరంగల్ తూర్పు టిడిపి ఆధ్వర్యంలో మౌన దీక్ష

### చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై నిరసన
### టీడీపీ రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్



**వరంగల్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా టీడీపీ తెలంగాణ శాఖ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశానుసారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో టీడీపీ రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్ ఆధ్వర్యంలో మౌన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు గౌరవ నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు అప్రజాస్వామికం అరాచకం అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ స్టేషన్ రోడ్‌లోని మహాత్మా గాంధీ విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం మౌన దీక్ష చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వరంగల్ తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షులు జివిల్ శ్రీధర్, ఠాకూర్ గణేష్ సింగ్, సింగారపు దేవేందర్ రాజు, బజ్జూరి వీరేశం, 18వ డివిజన్ ఆధ్యక్షులు బరిగెల సుధాకర్, టీడీపీ సీనియర్ నాయకులు శిరబోయిన రాజు, తౌటమ్ సంపత్ కుమార్, కాండ్రాతి రాజు, గుండు సంపత్, పోలేపాక సాయికుమార్, అచ్చ లక్ష్మీనారామణ, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రసా బసగా మారిన కౌన్సిల్ సమావేశం

### కౌన్సిల్ సమావేశాన్ని అడ్డుకున్న బిజెపి కార్పోరేటర్లు
### ప్రజాసమస్యలపై కురిపించిన ప్రశ్నల వర్షం
### అవినీతి అక్రమాలపై అధికార పార్టీ నాయకులతో వాగ్వాదం
### కౌన్సిల్ సమావేశాన్ని బైకాట్ చేసిన నగర మేయర్

**వరంగల్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం అధికార ప్రతిపక్షాల మధ్య రసవత్తరంగా కొనసాగింది. సమావేశం ఆరంభంలో బిజెపి కార్పొరేటర్లు లేవనేత్తిన ప్రజా సమస్యలు, వర్ష భాధితులకు చెందాల్సిన నష్ట పరిహారం, అవినీతి అక్రమాలపై చర్చ ప్రారంభించారు. ఈ క్రమంలో అధికార కార్పొరేటర్లతో మేయర్‌తో మాటల యుద్ధం కొనసాగించారు. మినిట్ బుక్ మెయింటైన్ చేయక పోవడం ప్రజా సమస్యలపై అభివృద్ధిపై నిధులు విడుదల చేయకుంటే సమావేశాలు నిర్వహించడం ఎందుకని ఎదురు ఎదురు దాడికి దిగారు. ప్రతిపక్షాలు చర్యలపై స్పందించని మేయర్ సమావేశాన్ని బైకాట్ చేయడంతో ప్రతిపక్షాలు నీలాదీశారు. అప్పటికే మాటల యుద్ధం జరుగుతున్న క్రమంలో కార్పొరేషన్ కార్యాలయానికి ఉమ్మడి జిల్లా బిజెపి శ్రేణులు చేరుకున్నారు. దీనితో





కార్పొరేషన్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. అప్పటికే కార్పొరేషన్ కార్యాలయానికి ఉమ్మడి జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు చేరుకోవడంతో రెండు గంటలుగా అధికార పార్టీకి బిజెపి శ్రేణులు నిరసన తెలిపి అడ్డుకున్నారు. పోలీసులకు బిజెపి శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవడంతో ముందస్తు భద్రత దృష్ట్యా కార్పొరేషన్ కు చేరుకున్న బిజెపి నాయకులను, కార్యకర్తలను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ తూర్పు కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ అధికార పార్టీ నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో మినిట్ బుక్ కూడా మెయింటైన్ చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో ఎవరికీ వారే ఇష్టా రాజ్యంగా వ్యవహారిస్తున్నారని యే అభివృద్ధి కార్యక్రమం జరిగినా ముందుగా అవినీతితోనే మొదలౌతుందని అన్నారు. హరితహారం, శానిటేషన్, మలేరియా, ఆరోగ్య విభాగం, టౌన్ ప్లానింగ్, ఇలా ప్రతీ విభాగంలో అక్రమాలే ఎక్కువ అని అన్నారు. రోడ్లు నాలాల కబ్జాలకు అధికారులు ప్రజా ప్రతినిధులు దగ్గరుండి వత్తాసు పలుకుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన అభివృద్ధి నిధులపై సమాచారం ఇవ్వలేని పరిస్థితిలో కార్పొరేషన్ ఉందని అన్నారు. సమాచారం హక్కు చట్టం ద్వారా కూడా ఆడిట్ వివరాలు ఇస్తలేరంటే ఎంత అక్రమాలు జరుగుతున్నాయో అర్థం అవుతుందని గ్రేటర్లో అధికార పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అసలు కబ్జాదారులని హేద్దేవా చేశారు. ప్రజాప్రతినిధుల మధన సఖ్యత లేక గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి దూరం అయ్యిందని బిఆరెస్ నాయకులకు అక్రమాలపై కాబ్జాలపై ఉన్న సోయి అభివృద్ధి పై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ అధికారులు ఉపయోగించుకునే పరిస్థితిలో లేరని నగరంలో జరిగిన మేజర్ పనులు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి చేశారని తెలిపారు. ఒక్కో డివిజన్‌కు సుమారు యాభై అక్షలు కఊడా విడుదల చేస్తలేరని ప్రతిపక్షాల డివిజన్లు అంటేనే చిన్న చూపు చూస్తున్నారాని కనీసం డివిజన్‌కు కోటి రూపాలు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు శివకుమార్, చాడ స్వాతి, జలగం రంజిత, గుజ్జుల వసంత, రావుల కోమల, ఉమ్మడి వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రావు పద్మ రెడ్డి, కొండేటి శ్రీధర్, చాడ శ్రీనివాస్, రత్నం సతీష్ షా, రావుల కిషన్, గుజ్జుల మహేందర్ రెడ్డి, రావు అమరేందర్ రెడ్డ, ఎరుకల రగునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, భైరీ శ్యాం సుందర్, కొత్తపల్లి రాజేష్ ఉమ్మడి జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





జనగామ వార్త

# రుణమాఫీ అయిన రైతులకు నెలాఖరులోగా రుణాలు ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



రుణమాఫీ అయిన రైతులకు నెలాఖరులోగా రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమన్వయ సంప్రదింపుల కమిటీ బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో లక్ష రూపాయల రుణమాఫీ జరిగిన రైతులందరికి ఈనెలాఖరులోగా కొత్త పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు లక్షరూపాయల వరకు పంట రుణాల మాఫీ ప్రక్రియ కొనసాగుతుందని, పంట రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తుందని, ప్రతీ రైతులకు అర్హత మేరకు నూతన పంట రుణాలను పంపిణీ చేపట్టాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 35,569మంది రైతులకు 197కోట్ల 53లక్షల వరకు రుణమాఫీ జరిగిందన్నారు. ఇంకా 58,292మంది రైతులకు 284కోట్ల 58లక్షల రూపాయలు విడతల వారిగా రైతుల ఖాతాలలో జమ చేస్తారని తెలిపారు. డిబిటీ ఫెయిల్యూర్ అయిన 237మంది రైతుల వివరాలు బ్యాంకర్లు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు డాటాను అందించాలని ఆదేశించారు. జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటు వారి పరిధిలో రుణమాఫీ జరిగిన రైతులందరికి కొత్తగా రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్‌బిఐ ఎల్డీఓ తేజ్‌దీప్తి బేహర, నాబార్డు అధికారి రవి, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ ఎం.శ్రీధర్, జిల్లాలోని బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## కొమ్మూరి ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డికి ఘనస్వాగతం

*జనగామ టౌన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంనుంచి వరంగల్ వెళ్లుతున్న పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి జనగామలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం హైదరాబాద్‌నుంచి వరంగల్ వెళ్లుతున్న పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి నెల్లుట్ల బైపాస్ వద్ద జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పూలబొకే అందచేసి ఘనస్వాగతం పలికారు.

## ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో కిశోర బాలికలకు పోషణ అభియాన్‌పై అవగాహన

*జనగామ టౌన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*



పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జనగామ పట్టణంలోని ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో కిశోర బాలికలకు వారి ఆరోగ్యంపై బుధవారం చిరుధాన్యాల(మిల్లెట్స్)పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సూర్‌వైజర్ బి.పూర్ణిమ హాజరై మాట్లాడుతూ కిశోరబాలికలకు రక్తహీనత వల్ల కలిగే నష్టాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కిశోరబాలికలకు ఐరన్, ఫోలిక్‌యాసిడ్ టాబ్లెట్స్ అందించడం జరిగిందని తెలిపారు. సమావేశం అనంతరం కిశోర బాలికలచే పోషణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, అంగన్ వాడీ టీచర్లు వేముల స్వర్ణలత, ఎస్.రజిత, డి.పద్మ, కె.శ్రీజయ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సోమేశ్వర స్వామి మాసకళ్యాణం

*పాలకుర్తి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*



పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహాన్యాస పూర్వకంగా ఏకాదశి రుద్రాభిషేకం స్వామివారికి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. చండిక అమ్మవారి ఆలయంలో చండికాసమేత శ్రీ సోమేశ్వర స్వామివారికి మాస కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవంలో భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## విజయభేరి సభను విజయవంతం చేయాలి

**- జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*జనగామ, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ పట్టణ, మండల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన హైదరాబాద్ తుక్కుగూడలో పీసీసీ నిర్వహిస్తున్న విజయబేరి భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్, మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంక గాంధీ హాజరవుతారని తెలిపారు. బహిరంగ సభకు జనగామ జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున జనసమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు చారబుట్ల దయాకర్‌రెడ్డి, జిల్లనాయకులు జిల్లెల్లసిద్దారెడ్డి, మాజీ ఎంపీపీ ధర్మగోవర్ధన్‌రెడ్డి, ఉడుత రవియాదవ్, సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, ఎండి.అన్వర్, దూడల సిద్దయ్య, మోటె శ్రీనివాస్, బొట్ల నర్సింగరావు, బాల్‌రెడ్డి, పిట్టల సతీష్, ఆకుల లక్ష్మయ్య, జాయ మల్లేశ్, కడారు ప్రవీణ్, పాముకుంట్ల మధు, సిద్దులు, బీరప్ప, ఉదయ్, ప్రవీన్, గౌస్, ఇస్మాయిల్,యాదగిరి, ప్రసాద్‌రావు, శ్రీనివాస్, సత్యనారాయణ, రాజు, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలగల ఆహారాన్ని తీసుకోవాలి

*జఫర్‌గడ్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*

గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు పోషక విలువైన ఆహారాన్ని తీసుకోవాలని హిమ్మత్‌నగర్ గ్రామసర్పంచ్ తాటికాయల అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని హిమాయత్ నగర్ గ్రామశివారులో గల గువ్వల గూడెం అంగన్‌వాడీ కేంద్ర పరిధిలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆకుకూరల్లో ఐరన్ ఉంటుందని సీజనల్ పండ్లు తినాలని వాటిలో ఎక్కువ పోషకాలు ఉంటాయని చిరుధాన్యాల గురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. అంగన్‌వాడీ టీచర్ జరీనాబేగం, ఆయా ఎన్.కవిత, ఉపసర్పంచ్ సందీప్,ఎంపీటీసీ యార నీలమ్మ వార్డుసభ్యులు పిట్టల నాగమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత పాల్గొన్నారు.



## ఫ్రీజర్, సిమెంట్ బెంచీలు అందజేత

*రఘునాథపల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*



మండలంలోని అశ్వరావుపల్లి గ్రామానికిచెందిన జనగామ లయన్స్‌క్లబ్ సభ్యులు, రిటైర్డ్ టీచర్ అంబటి రాజయ్య తన తల్లిదండ్రులైన అంబటి ఎల్లమ్మ-చంద్రయ్య జ్ఞాపకార్థం గ్రామానికి ఫ్రీజర్, 11సిమెంట్ బెంచీలను బుధవారం అందచేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ తూముకుంట్ల సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ ఉన్నా ఏ స్థాయిలో ఉన్నా ఉన్నఊరును, కన్నతల్లిదండ్రులను మరువ వద్దనే ఉద్దేశంతో నేడు గ్రామానికి చెందిన అంబటి రాజయ్య ఫ్రీజర్, బెంచీలు అందచేయడం అభినందనీయం అన్నారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో బెంచీలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేశామని, గతంలో ఫ్రీజర్ లేకపోవడంతో రఘునాథపల్లి, జనగామ నుంచి తీసుకరావడం ఇబ్బందికరంగా ఉండేదని ప్రతీ ఒక్కరు సేవాధృకృధాన్ని అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నామాల బుచ్చయ్య, అంబటి రాజమౌళి, రాజు, నిమ్మ, రాజిరెడ్డి, పొదల నాగరాజు, ఇనుగాల భుజంగరెడ్డి, మేటి లక్ష్మయ్య, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన కల్పించాలి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*

పోషకాహార విలువల గురించి గర్భిణీలు, తల్లులకు అవగాహన కల్పించాలని సీడీపీవో రమాదేవి అన్నారు. బుధవారం మండలంలోని గోపాల్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ప్రతీ గర్భిణీ పోషక విలువలు ఉన్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భిణీలకు శ్రీమంతం చేసి చీర, సారెలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం విలువలు గురించి ప్రతీ ఒక్కరికి తెలియచేయడం కోసమే పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూపర్‌వైజర్ మనోహర, సర్పంచ్ పర్వతం మధు,ప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు పస్తం లక్ష్మీ, సిహెచ్.భాగ్య, ఎల్లయ్య, బొమ్మ నరసింహులు, అంబవ్వ, లక్ష్మీ, గర్భిణీలు, బాలింతలు కారోబార్ తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ గ్రామాలుగా సిరిపురం, కూనూర్

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
స్వచ్ఛ సర్వేక్షణ్-2023సంవత్సరంలో జనగామ జిల్లాలో లింగాలఘణపురం మండలంలోని సిరిపురం, జఫర్‌గడ్ మండలంలోని కూనూరు గ్రామాలు ఎంపికైనందున బుధవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులను, సర్పంచ్‌లను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అభినందించారు. కేంద్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలనను అధ్యయనంలో రెండువేల లోపుజనాభా కలిగిన గ్రామాల విభాగంలో లింగాలఘణపురం మండలంలోని సిరిపురం గ్రామం, రెండు వేల పైనుంచి 5వేల లోపు జనాభా కలిగిన గ్రామాల విభాగంలో జఫర్‌గడ్ మండలంలోని కూనూరు గ్రామాలు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 500గాను 500మార్కులు సాధించి ఉత్తమ గ్రామాలుగా ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా సిరిపురం సర్పంచ్ మర్రి లక్ష్మీ భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి బి.శంకర్, కూనూరు గ్రామసర్పంచ్ ఇ.కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, పంచాయతీ సెక్రటరీ రాజేశ్వర్‌లను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఆయా మండలాలకు చెందిన ఎంపీడీఓలు, ఎంపీఓలను ప్రత్యేక అధికారులుగా నియమింపబడిన జిల్లా అధికారులు, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, డీఆర్‌డీవో జి.రాంరెడ్డి అధికారులు సమిష్టి కృషితో సమన్వయంతో పనిచేసినందుకు ఇలాగే ఉత్తమ ఫలాలు సాధించవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. ఇలాంటి ఉత్తమ ఫలితాలను ఆదర్శంగా తీసుకుని మరింత ముందుకు సాగాలని, ఉత్తమ గ్రామాల ఎంపికకు కృషిచేసిన స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ కరుణాకర్, వారి సిబ్బంది అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెండు గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత మండల ఎంపీడీవోలు, ఎంపీవోలు, డీపీవో, డీఆర్‌డీఓ సీఈవో, ఎస్‌బీఎంలు తదితరులు గురువారం హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో జరిగే సన్మానకార్యక్రమంలో మంత్రి దయాకర్‌రావు చేతుల మీదుగా బహుమతులు అందుకుంటారని కలెక్టర్ తెలిపారు.

# దళితులను మోసం చేసిన బీజేపీ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**




*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*
అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేస్తానని చెప్పిన బీజేపీ ప్రభుత్వం దళితులను మోసం చేసిందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహారదీక్ష బుధవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయాలని 2014లోనే అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించడం జరిగిందన్నారు. వర్గీకరణ విషయంపై మాట్లాడుదామని కేంద్రం వద్దకు వెళ్లితే ప్రధాని మోదీ కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. మందకృష్ణ మాదిగ పోరాటం వల్లనే మాదిగలు నేడు తలెత్తుకుని తిరుగుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మాదిగలు 12శాతం, మాలలు ఐదుశాతం ఉపకులాలు ఒకశాతం ఉన్నారని తెలిపారు. వ్యక్తిగతంగా తాను మాదిగ వాడిగా దీక్షలకు మాదిగ రిజర్వేషన్‌పోరాటాలకు తన పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకపోతానని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు అన్ని పార్టీలు మద్దతు ఇస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సింగపురం దయాకర్, కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌పాషా, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్, ఉపసర్పంచ్ మారపాక రాములు, గాదె శ్రీధర్, నలిమేల నాగరాజు, చాడ ఏలియా, గోవిందు ఇసాక్, జోగు లింగస్వామి, దేవయ్య, మారపల్లి ప్రసాద్, గుండె మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వసూలు ముమ్మరం చేయాలి

**-ఏడీఈ సత్యనారాయణ**

*జఫర్‌గడ్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*
గ్రామాల్లో విద్యుత్ రెవెన్యూ వసూళ్లను వందశాతం చేయాలని విద్యుత్ ఏడీఈ గడ్డం సత్యనారాయణ అధికారులకు సూచించారు. మండలకేంద్రంలోని ఘన్‌పూర్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఏఈ కార్యాలయంలో మండల విద్యుత్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏడీఈ మాట్లాడుతూ గత నెల డివిజన్ పరిధిలోనే జఫర్‌గడ్ మండలంలో విద్యుత్ రెవేన్యూ వసూళ్ల వందశాతం లక్ష్యం సాధించినందుకు కిందిస్థాయి అధికారులకు విద్యుత్ సిబ్బందిని అభినందించారు. అదే స్ఫూర్తితో ఈనెల కూడా పనిచేయాలని కోరారు. గ్రామాల వారీగా ప్రతీ వినియోగ దారుని వివరాలు నమోదుచేసి ఏఈ కార్యాలయంలో అందించాలన్నారు. ప్రతీ ఇంటికి మీటర్లు ఉండేవిధంగా చూడాలని, మీటర్లు లేకుండా అక్రమంగా విద్యుత్ సరఫరా వాడుతున్న వారి వివరాలను సేకరించి సంబంధిత విజిలెన్స్ వారికి అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి ప్రభుత్వం అందిస్తున్న నెలకు వంద



యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా పథకాన్ని వినియోగించుకోవాలంటే ఆధార్‌కార్డు, ఇంటిపన్ను రశీదు, ఒక ఫోటో, రూ.1050 మీసేవా కేంద్రాల్లో ఇచ్చి మీటర్‌ను తీసుకోవాలన్నారు. ఈ మధ్య తరుచు వ్యవసాయ సంబంధిత విద్యుత్ నియంత్రికలు కాలిపోవడానికి గల కారణాలను సిబ్బంది లైన్‌లో తిరిగి తెలుసుకోవాలన్నారు. బోరుబావులు మోటార్లకు కెపాసిటర్లు తప్పనిసరిగా ఉండాలని, 5హెచ్‌పీ కంటే ఎక్కువ సామర్థ్యం కలిగిన మోటార్ల వివరాలు సేకరించి అదనపు డిపాజిట్లు కట్టించాలన్నారు. ఏఈ కె.విప్వసాహితి, సబ్ ఇంజనీర్ పి.రాంబాబు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్‌లు, కట్టర్లు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

### పోషకాహారంతోనే ఆరోగ్యాభివృద్ధి

**-సీడీపీవో ఫ్లోరెన్స్**

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*



పోషకాహారంతోనే పిల్లల ఆరోగ్యం అభివృద్ధి జరుగుతుందని ఐసీడీఎస్ సీడీపీవో ఫ్లోరెన్స్ అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు గ్రామ రైతు వేదికలో అలాగే శివునిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో బుధవారం పోషణ అభియాన్ మాసోత్సవములు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఏర్పాటైన సమావేశానికి ఐసీడీఎస్ సీడీపీవో ఫ్లోరెన్స్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాలతో కూడిన ఆహారపదార్థాలు దోహదమవుతాయని తెలిపారు. మాతా శిశు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే ఆహారములను తయారు చేసే విధానాలపై తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, ఎంపీవో సుధీర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, అశ్విన్, ఉపసర్పంచ్ పొన్న రజిత రాజేష్, జూనియర్ అసిస్టెంట్ సుమలత, మాజీ వార్డుసభ్యుడు యంజాల ప్రభాకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత, సంధ్యారాణి, అంగన్‌వాడీ టీచర్లు పి.అరుణ, ఎన్.తిరుమల, జి.మరియమ్మ, ఎస్.రమాదేవి, కె.జయలక్ష్మీ, అరుణ, ఉపేంద్ర, శోభ, అనురాధ, సరోజ, స్వరూప పాల్గొన్నారు.

### పార్లమెంట్ సమావేశంలో వర్గీకరణ బిల్లుపెట్టి చట్టబద్ధత కల్పించాలి

*పాలకుర్తి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :*
బీజేపీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్బంగా సంఘం నాయకులు జై సుధాకర్, ఎడవెల్లి సోమశేఖర్ చెరిపెల్లి యాదగిరి స్వామి మాట్లాడారు. మాదిగ, మాదిగ ఉపకులాల చిరకాల ఆకాంక్షను సాకారం చేసేలా కీలక సమయంలో రాజకీయ పక్షాలు తమ పాత్రను తాము నిర్వర్తించాలని, ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి 29ఏళ్ల మాదిగల సుదీర్ఘమైన పోరాటానికి న్యాయమైన ముగింపు ఇవ్వాలని కోరారు. ఈ దీక్షలో సంఘం నాయకులు జలగం నరేష్, అనిల్, మహేందర్, నాగార్జున, ప్రవీణ్, రాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**- రఘునాథపల్లిలో..:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారానే మాదిగ మాదిగ ఉపకులాలకు భవిషనయత్ అని ఎంఎస్‌పీ జనగామ జిల్లా ఇన్‌చార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జి దర్శనాల రవి ఆధ్వర్యంలో ప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీరణ బిల్లు ప్రవేశపెట్టాలని రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు కొయ్యడ మల్లేశ్ సంఘీభావం తెలుపగా నాయకులు అబ్బయ్య, తాళ్లపల్లి ఎల్లయ్య, నాగేష్, కొడిదేటి ఎనివాస్, గంధమల్ల ఉదయ్, కళ్లెం నవీన్, కొయ్య అనిల్, కొయ్యడ రమేష్, కొయ్యడ నవీన్ దీక్షలో పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడంలో పోలీసుల పాత్ర కీలకం

**- జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ఎన్నికల నియమావళిపై అధికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, ఎలక్షన్ కమీషన్ మార్గదర్శకాల ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికల నిర్వహణలో పోలీస్‌ల పాత్ర చాలా కీలకమైందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో రాబోవు రాష్ట్ర శాసనసభ ఎన్నికల నియమావళి, ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది తీసుకోవలసిన చర్యలపై ఎస్పీ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..రాబోయే శాసనసభ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసులు ఎన్నికల సంఘం నియంత్రణలో, పర్యవేక్షణలో క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఎన్నికలను ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని, ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని అన్నారు. ఒకటికి రెండుసార్లు విషయాలు తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. పోలీసు అధికారులు సంబంధిత పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోలీంగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా, సమస్యలు సృష్టించే వారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలను సృష్టించిన వారిపై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను, మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేసి, దృష్టిసారించాలన్నారు. ఈయొక్క శిక్షణ కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం డిఎస్పీలు అడ్లూరి రాములు, గడ్డం రామ్మోహన్ రెడ్డి, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన దీక్షలు

భూపాలపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ ఆద్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరాయి. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అద్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టిన దీక్షలను జిల్లా అద్యక్షుడు బట్టు విజయ్‌కుమార్ ఆద్వర్యంలో చేపట్టగా రెండవ రోజు దీక్షలను ఎంఎస్‌పి సీనియర్ నాయకులు బొల్లి బాబు మాదిగ, మందల రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈనెల 18 నుండి 22 వరకు జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. రానున్న రోజులలో వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తే బీజేపీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల బిక్షపతి, అంతడుపుల సురేష్, చంద్రగిరి అశోక్, కాల్వ రాజేందర్, ఓనపాకల కుమార్, సుమన్, కాల్వ రమేష్, కళ్లపల్లి కుమార్, కార్తీక్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## 17న జిల్లా స్థాయి అద్లేటిక్స్ పోటీలు

భూపాలపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్లేటిక్స్ పోటీలను ఈనెల 17న నిర్వహించటం జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్షుడు పొక్కూరి చిన్న రాజయ్య, ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే ఈ పోటీలు అండర్ 14, 16, 18, 20 బాలబాలికలకు 60, 100, 200, 400, 800, 1500, 5000 మీటర్ల పరుగుపందెం, లాంగ్‌వాల్, షాట్‌ఫుట్, జావెలిన్‌త్రో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఉదయం 8 గంటల నుండి పోటీలు ప్రారంభించటం జరుగుతున్నందున ఆసక్తి కలిగిన వారు హాజరు కావాలని కోరారు. ఈ పోటీలలో ఎంపికైన వారిని అక్టోబర్ 1 నుండి కరీంనగర్‌లో జరిగే పోటీలకు పంపటం జరుగుతుందని వెల్లడించారు.

## శిక్షకుల కోసం ఇంటర్వ్యూల నిర్వహణ



కోల్‌బెల్ట్, సెప్టెంబర్13, ప్రభాతవార్త

సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో నిర్వహించే పలు వృత్తి శిక్షణ కోర్సులకు శిక్షణ ఇచ్చే వారి కోసం సేవా భవన్‌లో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య, ఏజిఎం జోతి, డిజిఎం పర్సనల్ అజ్మీర తుకారాం ఫైనాన్స్ మేనేజర్ సీజే సురేఖ సభ్యులుగా వ్యవహరించే కమిటీ టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటిషియన్ వంటి కోర్సులకు హాజరయ్యే వారి కోసం శిక్షణ ఇచ్చేందుకు ధరఖాస్తు చేసుకున్న వారిని ఇంటర్వ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో డివైపీఎం శ్యాంప్రసాద్, సేవా కో ఆర్గినేటర్ కందికట్ల ప్రవీణ్, కమ్యూనికేషన్ సెల్ కో ఆర్డినేటర్ యం ఉత్తమ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఏఐటియుసి పోరాట ఫలితమే ఏరియర్స్

కోల్‌బెల్ట్, సెప్టెంబర్13, ప్రభాతవార్త



సింగరేణి కార్మికులకు ఒకేసారి ఏరియర్స్ చెల్లించాలని కోరుతూ ఆగస్టు 14న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో ఏఐటియుసి చేపట్టిన పోరాటాల ఫలితంగా ఏరియర్స్ సాధించుకున్నామని ఆ సంఘం కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని కోమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోలిండియా పరిధిలో 11వ వేతన ఒప్పందంకు సంబందించిన 23 మాసాల ఏరియర్స్‌ను చెల్లించాలని సింగరేణి సంస్థను ఆదేశించినప్పటికి స్పందించలేదన్నారు. కార్మికుల పక్షాన పోరాటం చేసే సంఘంగా సింగరేణి వ్యాప్తంగా ఏరియర్స్ ఒకే సారి చెల్లించాలని జీఎం కార్యాలయం ముందు దీక్షలు చేపట్టడం జరిగిందని అన్నారు. స్పందించిన సింగరేణి యాజమాన్యం ఈనెల 21న ఏరియర్స్ చెల్లించాలని సర్క్యూలర్ జారీ చేసిందని అన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం రోజు రోజుకు పెరుగుతుందని, సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన 29 వేల కోట్లను తెలంగాణ ప్రభుత్వం జాప్యం చేస్తుందని అన్నారు. తెలంగాణలో సాధారణ ఎన్నికలు ఉన్నందున సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరగకుండా బిఆర్ఎస్, టీబీజీకేఎస్ ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు మాతంగి రాంచందర్, కృష్ణమూర్తి, మల్లిఖార్జున్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## గనుల వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన

కోల్‌బెల్ట్, సెప్టెంబర్13, ప్రభాతవార్త



సింగరేణి కార్మికుల కోసం నిర్మించిన క్వార్టర్స్‌ను ఇతరులకు కేటాయించటం పట్ల బిఎంఎస్ భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1, 5, 6, 8, కేటికే ఓసీపీ 02, 03, డిపార్ట్‌మెంట్‌లలో బిఎంఎస్ నాయకులు కార్మికులకు నల్లబ్యాడ్జీలు పెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో ఓ వైపు క్వార్టర్స్ సమస్య ఉండగా వారి కోసం ఇటివల నిర్మించిన క్వార్టర్స్‌ను రాజకీయ వత్తిళ్లకు తలొగ్గి బయటి వారికి కేటాయించటం వలన కార్మికులు కిరాయి ఇండ్లలో అద్దె చెల్లిస్తు నివసించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణికి సంబందించిన విలువైన భూములను స్థానిక బిఆర్ఎస్ ఎంఎల్ఏ రాజకీయ అండదండలతో విచ్చల విడిగా కబ్జా చేస్తుంటే నిమ్మకు నిరెత్తినట్లు సింగరేణి అధికారులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి ఏరియాలో తాత్కాలికంగా నిర్మించిన బ్యారక్స్ కేటాయించి వారికి హెచ్ఆర్ఏ చెల్లించటం లేదని, సింగరేణి కార్మికుల కోసం నిర్మించిన క్వార్టర్స్‌ను వారికే కేటాయించాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుజేందర్, అల్లం శ్రీనివాస్, భాస్కర్, రమేష్, గట్ల మల్లారెడ్డి, రఘుపతిరెడ్డి, పని రమేష్, కొత్తూరి మల్లేష్, పాండ్రాల మల్లేష్, నర్సింగరావు, జనార్ధన్, బత్తుల స్వామి, రేణుకుంట్ల మల్లేష్, కడారి శంకర్, ఎండి యుసూఫ్, నారాయణ, రాజిరెడ్డి, దామోదర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల ఆహారంతో సమతుల్యతమైన పోషకాలు అందుతాయి

**-కృషి, గృహ విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్. ఆర్.అరుణ జ్యోతి**

**-వేశాలపల్లిలో చిరుధాన్యాలతో వంటకాల పోటీ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



చిరుధాన్యాల ఆహారంతో సమతుల్యమైన పోషకాలు అందుతాయని కృషి, గృహ విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.అరుణ జ్యోతి అన్నారు. మంగళవారం జిల్లాలోని వేశాలపల్లిలో మహిళలకు కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరి వారి ఆధ్వర్యంలో డాక్టర్ ఎన్.రాజన్న, కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త అధ్యక్షతన చిరుధాన్యాలతో వంటకాల పోటీని నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి కృషి విజ్ఞాన కేంద్రం, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.అరుణ జ్యోతి మాట్లాడారు. గ్రామంలోని మహిళలకు చిరుధాన్యాలతో ఆహారపు వంటకాలను ఏవిధంగా తయారు చేయాలో తెలియజేశారు. చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని తీసుకోవడం వలన శరీరానికి కావలసిన సమతుల్యతమైన పోషకాలు అందుతాయని మహిళలకు తెలియజేశారు. 9రకాల చిరుధాన్యాలైన కొర్రలు, రాగులు, సజ్జలు, జొన్నలు, సామలు మొదలగు వాటితో తయారు చేసిన 15రకాలైన పిండి వంటలను ప్రదర్శింపజేశారు. జిల్లా ప్రణాళిక అధికారి శామూల్ ముఖ్యఅతిధిగా విచ్చేసి జిల్లాలో చిరుధాన్యాల ఉత్పత్తికి తోడ్పాటుకు చిల్పూర్‌లో ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా వ్యవసాయాధికారి విజయభాస్కర్ మాట్లాడుతూ..చిరుధాన్యాల సాగుకు రైతులకు, మహిళా రైతులకు జిల్లా వ్యవసాయ శాఖ సహకారం ఉంటుందని తెలియజేశారు. శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశజంచి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు మాట్లాడుతూ.. చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని తీసుకోవడం వలన ధీర్ఘకాలిక వ్యాధులైన బిపి, షూగర్ వంటి వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చని వివరించారు. ఈపోటీలో అధికారులు వంటకాలను రుచి చూసి ఉత్తమ వంటకాలకు బహుమతులను బహుకరించారు. కృషి విజ్ఞాన కేంద్రం, మత్స్య శాస్త్రవేత్త డాక్టర్. జి.గణేష్, 30మంది మహిళా రైతులు, గ్రామస్థులు సాంభయ్య, యువకులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# జీవితభీమా ఏజెంట్‌కు అరుదైన గౌరవం

## -కృష్ణమూర్తిని సన్మానించిన ఎస్‌బియం వెంకటేశ్వర్లు



మహబూబాబాద్, ప్రభాతవార్త

మహబూబాబాద్ జీవితభీమా సంస్థ అడ్వైజర్ టి.కృష్ణమూర్తికి అరుదైన గౌరవం దక్కింది. కృష్ణమూర్తి ఎల్.ఐ.సి సంస్థలో వరుసగా 25సంవత్సరాల పాటు చైర్మన్ క్లబ్ మెంబర్‌గా కొనసాగినందుకు లైఫ్ సర్టిఫికెట్ రావడంతో బుధవారం సంస్థ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు ఏజెంట్‌తో కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్‌బిఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆయన ఎంతో సౌమ్యుడు, సహృదయం కల వ్యక్తి అని, ఇతరుల మేలు కొరె మనసున్న వ్యక్తి అని కొనియాడారు. కృష్ణమూర్తి 1988లో జీవితభీమా సంస్థలో అడ్వైజర్‌గా చేరి నాటి నుండి నేటి వరకు ప్రజలకు, సంస్థకు మధ్య వారధిగా పనిచేసి అంచెలంచెలుగా ఎదిగి సంస్థలో చైర్మన్ క్లబ్ మెంబర్‌గా అర్హత సాదించి వరుసగా 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్నాడన్నారు. మహబూబాబాద్ బ్రాంచ్‌లో ఈ ఘనత సాదించిన ఏకైక అడ్వైజర్ కృష్ణమూర్తి అని కొనియాడారు. ఆయన బ్రాంచ్‌లో అందరితో కలసిమెలసి ఎంతో వినయంతో ఉంటూ తన విదులు తాను నిర్వహించుకునే వాడని అన్నారు. కార్యాలయంలో ఇంతవరకు ఎలాంటి మచ్చలేకుండా పనిచేసిన అడ్వైజర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడని పెర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలతో తనకున్న అనుబంధమే ఈ ఘనతకు కారణం అన్నారు. అతను ఎదుగడమే కాకుండా సంస్థను బలోపేతం చేయడంలో తనవంతు కృషి ఉందన్నారు. అనంతరం టి.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. నేను ప్రభుత్వ ఉద్యోగంలో చేరి ఉండి ఉంటే నాకు ఇంతటి గౌరవం దక్కెది కాదన్నారు. ప్రభుత్వ ఉద్యోగానికి నెలకు పరిమితితో కూడిన వేతనం వస్తుందని కాని జీవిత భీమాలో మనం ఎంత కష్టపడితే అంత ప్రతిఫలం దక్కుతుందని, సంపాదనకు పరిమితి లేదన్నారు. నాకు ఈ అరుదైన గౌరవం దక్కడం అత్యంత సంతోషదాయకమన్నారు. నేను గ్రాడ్యూవెషన్ పూర్తి చేసి ఉద్యోగరిత్య ఉన్న సమయంలో ఎల్.ఐ.సి డెవలప్‌మెంట్ ఆఫిసర్ నన్ను ఎల్.ఐ.సి అడ్వైజర్‌గా నియమించడం, పాలసీదారులు నాకు అండగా ఉండడం వల్ల వారే నాదేవుళ్లుగా ఈ రోజు ఈ ఘనత సాదించానని ఈ గౌరవం వారికే దక్కుతుందని తెలిపారు. అయితే సమాజ సేవ కొరకు నేను ఈ రంగాన్ని ఎంచుకున్నానని తద్వారా ప్రజలకు ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించి వారితో ఇనూరెన్స్ చేపించి వారి కుటుంబంలో ప్రమాదవశాత్తు ఎమైనా జరిగితే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంలో తనవంతు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ రంగం నాకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, తోటి అడ్వైజర్ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబిఎం ప్రవీణ్, శ్రీనివాసులు, ఉద్యోగులు ప్రణయ్, ఎల్‌ఐసి అడ్వైజర్‌లు బెల్లంకొండ శ్రీనివాస్, రాంచందర్, రబ్బాని, వెంకటరమణరెడ్డి, శ్రీరాములు, ఈశ్వర్‌కుమార్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ల వినూత్న నిరసన



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్13, ప్రభాతవార్త

అంగన్వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించకుండానే కొంతమంది అంగన్వాడీ టీచర్లు నేతలకు వత్తాసు పలుకడం ఏంటని థమ్స్ డౌన్ అని బుధవారం అంగన్వాడీ టీచర్లు, అనుబంధ సంఘాల నాయకులు మూడవ రోజు అంగన్వాడీ టీచర్లు వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి, సిఐటియుసి జిల్లా అధ్యక్షులు అజయ్‌సారథిరెడ్డి, ఆకుల రాజు, అంగన్వాడీ నేతలు స్నేహబిందు, ఎల్లారీశ్వరిలు మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే మంత్రి సత్యవతిరాథోడ్, కొంతమంది అంగన్వాడీ నేతలు విజయసంకేతాలు ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. మంత్రి సత్యవతిరాథోడ్ వెంటనే అంగన్వాడీ నేతలతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారం కోసం కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినర్సమ్మ, కీసర సౌమ్య, వరలక్ష్మి, వీరలక్ష్మి, హేమలత, నర్రా శ్రావణ్, దుర్గారావు, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా ప్రభుత్వం



మరిపెడ, సెప్టెంబర్13, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆడిటోరియంలో డోర్నకల్ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన 210మంది లబ్ధిదారులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావుతో కలసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మున్సిపల్ చైర్మన్ సింధూరకుమారి, వైస్‌ఎంపిపి గాదె అశోక్‌రెడ్డి, నాయకులు రవీందర్, సుదర్శన్‌రెడ్డి, ఎంపిడివో దన్‌సింగ్, తహశీల్దారు సైదులు, ఆర్.ఐ నంద, జూనియర్ అసిస్టెంట్ జానీ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎన్నికల పార్లమెంట్ ఇంచార్జ్‌గా మీనాక్షి నటరాజన్

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్13, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల పార్లమెంట్ ఇంచార్జ్‌గా ఏఐసిసి ఆదేశాల మేరకు నియామకం అయిన మాజీ ఎంపి మీనాక్షి నటరాజన్ మొదటి సారి మహబూబాబాద్ నియోజకవర్గానికి నేడు వస్తున్నారని జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఆర్తీగార్డెన్‌లో పార్టీ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ శ్రేణులు, నాయకులు ఎలా పనిచేయాలో దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# విద్యార్థినీలకు అండగా షి టీం




మరిపెడ, సెప్టెంబర్13, ప్రభాతవార్త

నేటి కాలంలో మహిళలు, విద్యార్థినిలపై జరుగుతున్న కిడ్నాప్‌లు, అత్యాచారాలు, హత్యల పట్ల షి టీం అండగా ఉంటుందని మహబూబాబాద్ షి టీం ఎస్సై సునంద అన్నారు. బుధవారం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో షి టీం ఆధ్వర్యంలో విద్యార్థినీలకు మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినీలు, మహిళలు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. మీకు ఏమైనా ఆపద సంభవిస్తే 100, 1930 నెంబర్లకు డయల్ చేయాలని సూచించారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా షి టీం నెంబర్ 8712656935నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సునిత, అరుణ, రమేష్, ఉర్మిల, జయశ్రీ, రేణుక, హిమామహేశ్వర్‌రావు, ముజఫర్ పాల్గొన్నారు.

# బాధ్యతగా విధులు నిర్వహించాలి: రెడ్యానాయక్

మరిపెడ, సెప్టెంబర్13, ప్రభాతవార్త

అధికారులు బాధ్యతగా విదులు నిర్వర్తించి మున్సిపాలిటి అభివృద్ధికి తోడ్పడాలని డోర్నకల్‌ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం ఎస్సి కమ్యూనిటి హాలులో చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో విధులు నిర్వర్తించినప్పుడే మున్సిపాలిటి అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు సకాలంలో ఇంటి, నల్లా, వృత్తి వ్యాపార లైసెన్స్ ఫీజులు చెల్లించి మున్సిపాలిటి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కమీషనర్ రాజు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి



కురవి, సెప్టెంబర్13, ప్రభాతవార్త

అంగన్వాడీ సమస్యల పట్ల ప్రభుత్వం తమ మొండి వైఖరిని విడనాడి సమస్యలు పరిష్కరించే విధంగా చర్చలు జరుపాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్ చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరడంతో వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీ వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించాలన్నారు. వారి న్యాయమైన డిమాండ్‌లను పరిగణలోకి తీసుకొని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొగుల శ్రీనివాస్‌గౌడ్, యాకన్న, వెంకన్న, వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు సరోజన తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వాలు

కురవి, సెప్టెంబర్13, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధిని పూర్తిగా విస్మరించాయని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కిషన్‌నాయక్ అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ తెగల మధ్య విద్వేశాన్ని సృష్టించి లబ్ధిపొందాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మహబూబాబాద్‌లో ఐటిడిఏ సాధన లక్ష్యంగా పోరాడాలన్నారు. ఈ నెల 19,20,21న తమిళనాడు రాష్ట్రంలో జరిగే గిరిజన జాతీయ మహాసభలకు జిల్లా నుండి అత్యధికంగా గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం సంబందిత వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బానోత్ సీతారాం, దేవానాయక్, రాజానాయక్, వీరన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌ఎస్‌ఏ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్13, ప్రభాతవార్త

ఎస్‌ఎస్‌ఏ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం నుండి నెహ్రూసెంటర్ మీదుగా ముత్యాలమ్మ ఆలయం వద్దకు ర్యాలీగా చేరుకొని 101కొబ్బరికాయలు కొట్టి ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ రాష్ట్రంలో పలు శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేశారని మేము కూడా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని మమ్ముల్ని కూడా రెగ్యులర్ చేసి న్యాయం చేయాలని కోరారు. అప్పటివరకు కనీస వేతన స్కేలు అమలు చేయాలన్నారు. ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. ప్రతి ఉద్యోగికి జీవితభీమా రూ.20లక్షలు, ఆరోగ్యభీమా రూ.10లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. మహిళ ఉద్యోగినిలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. చైల్డ్‌కేర్ లీవ్స్ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ రవి, బిక్షపతి, గణేష్, మున్ని, ఉదయ్, శేషు, రవి, నవీన్, శ్రీలత వివిధ మండలాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి బిజేపితోనే సాధ్యం

**రాష్ట్రగిరిజన మోర్చా అధ్యక్షులు హుస్సేన్‌నాయక్**

**మేచరాజుపెల్లిలో బిజెపిలో చేరికలు**

నెల్లికుదురు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలనలోనే భారతదేశంతోపాటు తెలంగాణ అభివృద్ధి సాధ్యమౌతుందని గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. బుధవారం పల్లెపల్లెకు బిజేపి, ఇంటింటికి హుస్సేన్‌నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్రలో బాగంగా మండలంలోని మేచరాజుపెల్లి గ్రామంలో బిజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బిజేపి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు, రాబోవు ఎన్నికల్లో బిజేపిని ఆశీర్వదించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా గ్రామంలోని బిజెపి జెండా గద్దెవద్ద పార్టీ నాయకులతో కలిసి జెండాను



ఆవిష్కరించిన అనంతరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ఫర్నే ప్రభాకర్‌రెడ్డితోపాటు పలువురు బిజేపి పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... బిజేపి ప్రభుత్వం నరేంద్రమోడీ ప్రధానిగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. దానిలో అంత్యోదయ స్ఫూర్తి పథకం ఇందులో పిఎం గరిబ్ కళ్యాణ్ అన్నా యోజన కింద దేశంలో 8కోట్ల మంది పేదలకు కరోన నుండి ఉచిత బియ్యం నెలనెల అందిస్తుందన్నారు. పిఎం ఆవాస్‌యోజన ద్వార 3కోట్ల మంది పేదలకు పక్కా ఇండ్ల నిర్మాణం, రైతు సంక్షేమానికి పెద్దపీట, మహిళా సాధికారత, అందరి ఆరోగ్య కరమైన జీవితం అందివ్వడం, మధ్య తరగతికి సులభతర జీవితం, ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ము, కాశ్మీర్‌లో ఉగ్రవాదం తగ్గించడం, డిజిటల్ లావాదావిల్లో ప్రపంచంలో భారతదేశం ఉందన్నారు. ఇవన్నీ కూడ కేవలం మోడీ ప్రధానిగా మాత్రమే సాధ్యం అవుతుందన్నారు. అందుకే నేడు రాష్ట్రంలో, దేశంలో మోడీ పాలనకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, రాబోవు ఎన్నికల్లో బిజెపి పార్టీని ప్రజలు ఆశీర్వదించి అధికారంలోకి తీసుకరావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచందర్‌రావు, బిజేవైఎం రాష్ట్ర నాయకులు మదన్‌లాల్, పాపారావు, మోహాన్‌రావు, మండల అధ్యక్షులు చందు కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు కోటగిరి మురళి, యుగేందర్‌తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం శ్రేష్టం

ఇనుగుర్తి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



గర్భినిలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం శ్రేష్ఠమని అంగన్‌వాడీ నిర్వాహాకులు కొమ్ము అనిత, లలితలు అన్నారు. పోషక ఆహార వారోత్సవాల్లో బాగంగా బుధవారం మండల కేంద్రంలోని ఎస్సి కాలనిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంగన్‌వాడీల ద్వార పంపిణీ చేయబడుతున్న పుప్పులు, పాలు, గుడ్లతో పాటు పలు పౌష్టిక కరమైన ఆహారాలను ప్రభుత్వం అందచేస్తుందని లబ్దిదారులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయకులు దార్ల బాగ్యలక్ష్మీ, తల్లులు స్వప్న, భవాణి, నాగెల్లి అనూష, పచ్చల వాసవి తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాగారంలో బిఆర్‌ఎస్‌లో చేరికలు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన సుమారు 30మంది దళితులు, గ్రామానికి చెందన తొర్రూరు ఏఎంసీ వైస్ ఛైర్మెన్ విజయ్‌యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం మహాబాద్ ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పోలోజు నరేష్, జల్లె శ్రీనుతోపాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, రత్తిరాంతండ సర్పంచ్ బిక్కునాయక్, ఉపసర్పంచ్ మద్దెల సైదమ్మ కరుణాకర్, గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి చెడుపాక యాకుబ్, అశోక్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డు

పెద్దవంగర, సెప్టెంబర్13, ప్రభాతవార్త



మండలంలోని అవుతాపురం గ్రామపంచాయతీ స్వచ్ఛ సర్వేక్షణ్ 2022-23 అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మంత్రి సత్యవతిరాథోడ్ గ్రామ సర్పంచ్ ఎస్. మంజుల, కార్యదర్శి ఎం.డి తాజుద్దీన్‌లను సన్మానించి అవార్డును అందజేశారు. గ్రామంలో పారిశుధ్యం, పచ్చదనం, మరుగుదొడ్ల నిర్వహణ పనులపై వారిని మంత్రి అభినందించారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నెల్లికుదురు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు కుమ్మరికుంట్ల మౌనేందర్ సహోదరుడు కుమ్మరికుంట్ల శంకర్ ఇటీవల మృతి చెందిగా బుధవార నిర్వహించిన దశదిన ఖర్మకు మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు హాజరై కాంగ్రేస్ పార్టీకి చెందిన నాయకులు సంయుక్తంగా అందచేసిన రూ. 15వేలతోపాటు తాను స్వయంగా రూ. 5వేలు ఆర్ధిక సహాయం అందించారు. అదే విధంగా మండల కేంద్రానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ఎచ్ ఐలయ్య ఇటీవల మృతి చెందటంతో మృతుని కుటుంబానికి కాంగ్రేస్ పార్టీకి చెందిన నాయకులు సంయుక్తంగా అందచేసిన రూ. 7వేలతోపాటు తాను స్వయంగా రూ. 5వేలు ఆర్ధిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బైరు అశోక్, నలుగు పూర్ణచందర్, గడ్డం అరుణ్‌కుమార్, గుగులోతు నరేష్, వీరన్న, యాకుబ్ (లక్కిలతోపాటు పలువురు పాల్గొన్నారు.



## ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

తొర్రూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద అంగన్వాడీ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని గత కొద్ది రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు తమ సమస్యలపై సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ వారి ఉద్యమాన్ని పక్కదారి పట్టించే విధంగా సీఎం కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇది సరియైంది కాదని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన కోరికలను పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు బీజేపి సంపూర్ణ మద్దతు ఉంటుందని, వారి కోర్కెలు తీర్చే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు పోరాటం చెస్తామని తెలిపారు. ఈ కార్యమ్రంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సర్పంచ్ పోగుల పరామర్శ

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :

మండలంలోని చాగల్లు గ్రామంలో మారకాల ప్రమీల, సిరికొండ నర్సయ్య అనారోగ్య కారణాలతో మృతిచెందారు. ఈసందర్భంగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పోగుల సారంగపాణి బుధవారం వారి భౌతికకాయాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షులు అన్నెపు ఐలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు చేపూరి ప్రభాకర్, గ్రామశాఖ యూత్ అధ్యక్షులు పొన్నాల రాజేష్, కడియంసోషల్ మీడియా ఇన్‌చార్జి బాస్కుల సమ్మయ్య, లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళితబందు యూనిట్లను పెంచాలి

నర్సింహులపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

దళితుల అభివృద్ధికై దళితబందు యూనిట్లను పెంచాలని కెవిపిఎస్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహారదీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.... ఎస్సీ కార్పోరేషన్ పెండింగ్ రుణాలను వెంటనే విడుదల చేయాలన్నారు. దళితబందు లక్ష్యాలకు గండికొట్టె విధంగా 1 యూనిట్‌ను 5గురికి పంచడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, అశోక్, శ్రీకాంత్, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు జక్కుల లింగన్న, మాలమహానాడు రాష్ట్ర నాయకులు గుండాల బిక్షం, దోమల యాకన్న, రవి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.






# అర్హులైన రైతులందరికి పంట రుణాలు



**గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

వ్యవసాయ రుణాల కొరకు ధరఖాస్తు చేసుకున్న రైతుల ధరఖాస్తులను పరిశీలించి అర్హులైన రైతులందరికి రుణాలు అందజేస్తామని గూడూరు యూనియన్‌బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్ వెల్లడించారు. మండలంలోని భూపతిపేట గ్రామంలోని రైతువేదిక భవనంలో యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో రుణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ భూపతిపేట క్లస్టర్ పరిధిలోని సీతానాగారం, చిన్నఎల్లాపురం, వెంగంపేట, బిస్సకోబల్‌తండా గ్రామాలకు చెందిన రైతులు 200 మంది వ్యవసాయ రుణాల కొరకు ధరఖాస్తులు చేసుకున్నారని, వారి ధరఖాస్తులు పరిశీలించిన తర్వాత అర్హతను బట్టి రుణాల మంజూరు ఉంటుందన్నారు. 2018 డిసెంబర్ 11 వరకు తమ బ్యాంకు ద్వారా పంట రుణాలు పొందిన రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ద్వారా అందించే వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలు, గృహోపకరణాలకు ఇచ్చే రుణాల గురించి అవగాహన కలిగించారు. ఈ అవగాహన సమావేశంలో ఎపిఎం రవీందర్, ఎఇఒ అలేఖ్య, చిన్నఎల్లాపురం సర్పంచ్ బాలునాయక్, అశోక్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు సానుభూతిపరులకు కౌన్సిలింగ్



**గంగారం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

ఏజెన్సీ గ్రామలలోని మావోయిస్టు మిలిటెంట్లు, సానుభూతిపరులకు పోలీసులు బుధవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. వారితో ఏర్పాటు చేసిన సమావేశంలో గంగారం, కొత్తగూడ ఎస్ఐలు దిలోప్, నగేష్‌లు మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే తమ ధృష్టికి తీసుకురావాలని, వాటిని చట్టపరిధిలో పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. నిషేధిత మావోయిస్టు పార్టీలకు, సంఘవిద్రోహక శక్తులకు సహకరించవద్దని, గ్రామాల్లో మావోయిస్టులు, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. సంఘ విద్రోహక శక్తులకు సహకరించి యువత తమ భవిశ ్యత్తు పాడు చేసుకోవద్దని, పోలీసులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని అనా ్నరు. మావోయిస్టులు అభివృద్ధి నిరుధకులని, శాంతి భద్రతలు సరిగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ చంద్రమోహన్ ఆదేశాలు, గూడూరు సిఐ ఫణిధర్ సూచనల మేరకు ఈ కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఎస్ఐలు దిలీప్, నగేష్‌లు తెలిపారు.

## ఏపూరుకు జిల్లాస్థాయి ఉత్తమ పంచాయతి అవార్డు

**గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కార్యక్రమం కింద మండలంలోని ఏపూరు గ్రామపంచాయితికి జిల్లాస్థాయి ఉత్తమ పంచాయతి అవార్డు లభించింది. ఈమేరకు బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాంకుడోతు మౌనికదిలీప్‌నాయక్‌కు మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎంపి కవిత, జిల్లా కలెక్టర్ శశాంక చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మెమెంటో, ప్రశంసాపత్రం అందజేసిన వీరు సర్పంచ్ మౌనిక, పంచాయతి కార్యదర్శి రజితలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మౌనికదిలీప్‌నాయక్ మాట్లాడుతూ నాలుగన్నర సంవత్సరాల నిరంతర శ్రమతో గ్రామాభివృద్ధి కొరకు అలుపెరుగని విధంగా పని చేస్తేనే తమకు ఈ అవార్డు దక్కిందన్నారు. ఎన్నో ఆటుపోట్లు, విమర్శలు ఎదురైనప్పటికీ గ్రామంలో అని ్న రకాల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజల సమిష్టి సహకారం, భాగస్వామ్యంతోనే తాము అభివృద్ధి పనులు చేపట్టి ఈ విజయం సాధించామన్నారు.




## ఆగ్రో రైతు సేవా కేంద్రం ప్రారంభం



**కేసము ద్రం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

కేసముద్రం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ డైరెక్టర్, ధనసరి పిఎసిఎస్ అధ్యక్షుడు మర్రి రంగారావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగ్రో సేవా కేంద్రంలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను విక్రయిస్తారని, మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి వెంకన్న మాట్లాడుతూ ఆగ్రోకేంద్ర నిర్వాహకులకు పలు సూచనలు చేసారు. స్టాక్ రిజిష్టర్లను ఎప్పటికప్పుడు నిర్వహించాలని, రైతులకు తగిన విధంగా తమ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డివిజన్ చైర్మన్ పోలేపల్లి నెహ్రూరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు ఊకంటి యాకుబ్‌రెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు గుగులోతు వీరు, ఆగ్రోస్ సేవా కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

## గీతకార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**కేసముద్రం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని కల్లుగీత కార్మికులుకు గతంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు. కల్లుగీతకార్మికసంఘం ఆధ్వర్యంలో ఈనెల 22న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నా వాల్‌పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృతి పనికి వెళ్లే గీతకార్మికులకు ప్రమదాల నివారణకు సేఫ్టీ మోకులు అందజేయాలని, జిఓ నం. 5 ప్రకారం కల్లు గీత వృత్తిదారులైన గౌడ కులస్తులకు బిసి బంధు కింద రూ. లక్ష ఆర్థికసాయం అందజేయాలని, ఎక్స్‌గ్రేషియాను యదావిధిగా కొనసాగిస్తూ గీతన్న బీమా పథకాన్ని రూ.10 లక్షలకు పెంచాలని, గీత వృత్తిదారులకు నెలకు రూ.5వేల పెన్షన్ సౌకర్య కల్పించాలని, ప్రతి గ్రామంలో గౌడ కమ్యూనిటీహాల్స్ నిర్మించాలని, కల్లులోని పోషక ఔషధ గుణాల గురించి ప్రభుత్వం ద్వారా ప్రచారం చేయాలని డిమాండ్ చేసారు. హైదరాబాద్ మహాధర్నాకు గీతా కార్మికులంతా పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షుడు చిర్ర యాకాంతం, వివిధ గ్రామాల సొసైటీల అధ్యక్షులు, నాయకులు గడ్డం యాకమూర్తి, ఉమ్మగాని మల్లయ్య, గంధం వెంకన్న, చింతనూరి వెంకన్న, కదిరే సోమయ్య, రాగళ్ల వెంకన్న, మాచర్ల కొమురయ్య, బుర్ర కుమారస్వామి, యాసారపు ప్రభాకర్, ఉప్పలయ్య,

## కాంగ్రెస్ గ్రామ కమిటి ఎన్నిక



**గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

మండలంలోని మట్టెవాడ గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక ప్రక్రియను బుధవారం నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామ కమిటీల ఎన్నికల కార్యక్రమంలో భాగంగా మట్టెవాడ గ్రామంలో కూడా ఈ ప్రక్రియ చేపట్టారు. గ్రామపార్టీ అధ్యక్షుడిగా వాసం వీరస్వామి, ఉపాధ్యక్షుడిగా ఎస్‌కె అన్వర్‌పాషా, ప్రధాన కార్యదర్శిగా పెనుక అశోక్, కార్యదర్శిగా ఈసం రమేష్, సహాయ కార్యదర్శిగా కల్తి వినయ్, కోషాధికారిగా దొంతోజు సదానందంలను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు మండల పార్టీ అధ్యక్షుడు నూనావత్ రమేష నాయక్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మండల కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డితో పాటు యాకుబ్‌పాషా, అమరేందర్‌రెడ్డి, చంటి స్వామి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ



**గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

గూడూరుకు చెందిన మెడికల్‌షాప్ యజమాని చీర ప్రభాకర్ ఇటీవల మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను మహబూబాబాద్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు మాలోతు కవిత బుధవారం పరామర్శించారు. ప్రభాకర్ చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రభాకర్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారికి ఈ సందర్భంగా ఎంపి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపి వెంట ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి హుస్సేన్‌నాయక్ పరామర్శ

**కేసముద్రం రూరల్, సెప్టెంబర్13, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికిచెందిన చెన్నబోయిన సతీష్ ఇళ్లు విద్యుత్ షాట్‌సర్క్యూట్‌తో కలిపోగా బుధవారం బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం చేశారు. ఆయన వెంట రామకృష్ణ, యాకాంబ్రం, సమ్మయ్య, కొప్పుల యాకాంబ్రం, ముత్యాలు, సురేందర్, రాంబాబు, సతీష్,రమేష్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలోని అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

## రాష్ట్ర స్త్రీ,శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్




**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం నూతన పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ వస్తే ఏమొస్తుందన్న వారికి ఈ నిర్మాణాలు, ప్రారంభోత్సవాలే సమాదానం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలకు మెరుగైన పరిపాలనను అనేక నూతన పాలసీలను రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయడం జరిగిందన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం సిఎం కేసీఆర్ 10జిల్లాలను 33జిల్లాలుగా మార్చారని అన్నారు. తద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు త్వరగా చేరుతాయన్నారు. జిల్లాలే గాక రెవెన్యూ డివిజన్‌లు, మండలాలు ఏర్పాటు చేశారన్నారు. జిల్లాలోని ఇంజనీర్‌లతో పాటు కాంట్రాక్ట్ టెండర్స్‌లో పాల్గొనే ఏజెన్సీలు కూడా సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండడంతో ప్రజలు కొరుకున్న పరిపాలన సాధ్యమవుతుందనేది సిఎం కేసీఆర్ ఆలోచన అన్నారు. పంచాయతీరాజ్‌లో దాదాపు ట్రైబల్ వెల్ఫేర్ ఎస్‌టిఎస్‌డిఎఫ్ నుండి 50కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మహబూబాబాద్‌కు 90కోట్లు, డోర్నకల్‌కు 117కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. వారం రోజుల్లో ఎస్‌టిఎస్‌డిఎఫ్ నుండి ఆర్ అండ్ బి నుండి దాదాపు 100కోట్లు ఈ ప్రాంతానికి రాబోతున్నట్లు ఆమె పేర్కొన్నారు. పనులు వేగవంతంగా జరుగడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శశాంక, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సూపరిటెండెంట్ ఇంజనీర్ రఘువీరారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్, డిఈలు, ఎఈలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ



**మహబూబాబాద్, సెప్టెంబర్13, ప్రభాతవార్త**

మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయంలో విద్యా, సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు బుధవారంవారం ఉచిత ఉపకరణాలను స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలసి పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులకు రాష్ట్రప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. సమగ్ర శిక్ష, అలింకో వారిచే ఈ ఉపకరణాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. దివ్యాంగులు ఎవరు కూడా అధైర్యపడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశుసంక్షేమశాఖ అధికారి వరలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానాన్ని ప్రోత్సహించాలి

**మహబూబాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**

ప్రజలందరు అవయవదానాన్ని ప్రోత్సహించాలని జిల్లా వైద్యాధికారి అంబరీష అన్నారు. బుధవారం దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రారంభించి ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష మాట్లాడుతూ.. అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఇది మంచి అవకాశం అని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అవయవదానం యొక్క ప్రాధాన్యతపై ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. కాగా ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, పల్లె ధవాఖానాల పరిధిలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 60మంది టిబి వ్యక్తులకు 6మాసాల పాటు ఉచితంగా పోషకాహారాన్ని అందించినందుకు గాను వరప్రసాద్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, డాక్టర్ రాజ్‌కుమార్, శ్రావణ్, డిప్యూటి డియంహెచ్‌వో తొర్రూరు మురళీధర్, డాక్టర్ సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.




### జాతీయ సమైక్యత దినోత్సవానికి

# పకడ్బందీ ఏర్పాట్లు

## టెట్ నిర్వహణకు సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లు నిర్వహింపచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి బుధవారం జిల్లాస్థాయి అధికారులతో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన జరిగే తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని విజయవంతం చేయాలని, అందుకు అధికారులు సంబందిత పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో ఉదయం 9గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి జిల్లాలోని జిల్లాపరిషత్ చైర్మన్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్వాతంత్ర సమరయోధులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

– టెట్ నిర్వహణకు సర్వం సిద్ధం..:

శుక్రవారం నాడుజరిగే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ శుక్రవారం ఉదయం, మధ్యాహ్నం జరుగు పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని, పరీక్షల నిర్వహణకోసం విభాగాల వారీగా సిబ్బందిని నియమించడం జరిగిందని, వారు గత వారం రోజుల నుంచి పరీక్షాకేంద్రాలను పరిశీలన, తనిఖీలు చేస్తున్నారని, జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జనగామ ఆర్డీవో మురళీకృష్ణ, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి ఇస్మాయిల్, డీఈవో రాము, అన్నివిభాగాల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్ పాల్గొన్నారు.

# రేపు జిల్లాకేంద్రంలో వైద్య కళశాల ప్రారంభం..

## విద్యార్థులకు అవసమైన అన్ని వసతులు పూర్తి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

## ఆంజనేయస్వామి గుడి నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహణ

## వైద్య కళశాల భవనాన్ని కలెక్టర్‌తో పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆర్భాటంగా ప్రభుత్వ వైద్య కళశాల ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం జిల్లాలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళశాలను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డితో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ప్రతి జిల్లాలో వైద్య కళశాల ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం జిల్లాలో 100ఎంబిబిఎస్ సీట్లతో వైద్య కళశాల 2022లో మంజూరు చేసిందని అన్నారు. వైద్య కళశాలలో మొదటి ఎసంవత్సరం తరగతులను నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, సెప్టెంబర్ 15న రేపు సిఎం కేసిఆర్ చేతుల మీదుగా ఆన్‌లైన్ విధానంలో వైద్య కళశాలను ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో 5ఎకరాలలో ప్రభుత్వ వైద్య కళశాల నిర్మాణ పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేశామని, మొదటి సంవత్సర తరగతి విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు ఫర్నిచర్ హాస్టల్ వసతి త్రాగునీటి సరఫరా అధ్యాపకులు సమకూర్చడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భూపాలపల్లి జిల్లాకు గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి కూడా విద్యార్థులు వచ్చి కళశ్యాలలో చదివేందుకు ఆసక్తి చూపారని కలెక్టర్ అన్నారు. గత సంవత్సరం రాష్ట్రంలో 8నూతన వైద్య కళశాలలు ప్రారంభించుకున్నామని, ఈసంవత్సరం మరో 9వైద్య కళశాలలను ప్రారంభించుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ..పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు మెడిసిన్ చదవాలని, విదేశాల చదువకు స్వస్థి పలికి, ఆరోగ్య తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సిఎం కేసిఆర్ నాంది పలికారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సొంత నిధులతో మెడికల్ కాలేజ్‌లను నిర్మిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, వైద్య కళశాలలో గుజరాత్, మహరాష్ట్ర నుంచి విద్యార్థులు రావడం మన ఖ్యాతికి చిహ్నమని అన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వైద్య కళశాలలో విద్య నేర్చేందుకు పూర్తిస్థాయిలో అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని, మొదటి సంవత్సరపు తరగతులు నిర్వహించేందుకు అవసరమైన లెక్చరర్ హల్స్ ల్యాబ్ మొదలగు ఏర్పాటు చేశామని అన్నారు. ఇప్పటికే కాలేజ్‌లో మెడిసిన్ చదవడానికి 100మంది విద్యార్థులకు అడ్మిషన్‌లు జరిగాయని తెలిపారు. రేపు భూపాలపల్లిలో ప్రభుత్వ వైద్య కళశాల ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణంలో భూపాలపల్లిలోని హనుమాన్ ఆలయం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని, ఇందులో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్‌ఫర్సన్, మున్సిపల్ ఛైర్‌ఫర్సన్, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. రేపు జరిగే మహోత్తర సన్నివేశానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు అందరూ రావాలని ఎమ్మెల్యే కోరారు. ఈకార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజ్‌దేవ్ డే, మెడికల్ సూపిరండెంట్ నవీన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



